# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 23.02.2025 | 24 క్యారెట్లు 87,215.00 | కిలో వెండి 1,07,445.00 | 33 °C | సంపుటి:3 | సంచిక:124

www.vishalabharati.com




## రియాల్టీ... బౌన్స్ బ్యాక్

**హైదరాబాద్ కేంద్రంగా పుంజుకుంటున్న రియల్ ఎస్టేట్**

**రెసిడెన్సియల్, కమర్షియల్ అమ్మకాల్లో పురోగతి**

- వెస్ట్ సిటీ తరహాలో నగరం నలువైపులా రియాల్టీ మార్కెట్
- ఫార్మా సిటీ ఏర్పాటుతో సౌత్ ఈస్ట్ ప్రాంతానికి డిమాండ్
- నగరంలో పెరిగిన ఆఫీస్ స్పేస్ అమ్మకాలు ..
- క్రెడాయ్-సీఆర్ఈ మ్యాట్రిక్స్ ఆధ్వర్యంలో సమగ్ర నివేదిక

..మిగతా 4 లో

# బీసీల లెక్కలు.. పక్కాగా చేశాం



- కులగణనపై బీజేపీ, బీఆర్ఎస్‌తప్పుడు ప్రచారం
- కులగణనలో దేశానికే రాష్ట్రం రోల్ మోడల్
- దేశంలో ఏ సీఎం చేయలేని సాహసం చేశా
- రాహుల్ గాంధీ ఆదేశాలతోనే కులగణన
- ప్రధాని మోడీకి కులగణన ఇష్టం లేదు
- అందుకే బండి సంజయ్, కిషన్ రెడ్డి వద్దంటున్నారు
- ప్రధానికి చిత్తశుద్ధి ఉంటే దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలి
- కేసీఆర్ సమగ్ర సర్వే మొత్తం కాకి లెక్కలు
- ముస్లింలను బీసీల్లో చేర్చింది మోడీనే
- కులగణన తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కులాల వారీగా సమావేశాలు నిర్వహించి మార్చి 10లోగా తీర్మానాలు చేయాలి
- బీసీ సంఘాలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

*రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మోదీకి కులగణన ఇష్టం లేదు కాబట్టే రాష్ట్రంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వద్దని అంటున్నారని సీఎం ధ్వజమెత్తారు. బీసీ కులగణనపై ప్రతిపక్షాల నుంచి పలు సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మేరకు ప్రజాభవన్‌లో బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రాహుల్‌గాంధీ ఆశయం మేరకు తమ ప్రభుత్వం సమగ్రమైన కులగణన చేపట్టిందని పేర్కొన్నారు.*



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన అవశ్యకత ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుందని సీఎం జోస్యం చెప్పారు. కులగణనను కాపాడుకోకపోతే బీసీలే నష్టపోతారని రేవంత్ రెడ్డి వివరించారు. కులగణనను ఇంత పకడ్బందీగా నిర్వహించిన రాష్ట్రం మరొకటి ఉండదని వివరించారు.

**తప్పులు జరిగితే నిరూపించండి..**

కులగణన నివేదిక ఆధారంగా బీసీల కోసం చేపట్టాల్సిన సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. బీసీల జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రెండో విడత పూర్తికాగానే నివేదికకు చట్టబద్ధత కల్పిస్తామని

..మిగతా 5 లో




## తెలంగాణలో బర్డ్ ఫ్లూ

- యాదాద్రి జిల్లాల్లో తొలి కేసు నమోదు
- చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో నిర్ధారణ
- నల్గొండ జిల్లాలో 7000 కోళ్లు మృతి
- 10 కిలోమీటర్ల పరిధిలో సర్వేలెన్స్ జోన్
- ఎలాంటి ఆందోళన వద్దన్న అధికారులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వ్యాధి దడ పుట్టిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదవడంతో ఏపీ నుంచి తెలంగాణకు కోళ్ల సరఫరా నిలిపివేశారు. ఎక్కడికక్కడ కోళ్ల


..మిగతా 2 లో



## పోలీసు శాఖ అవసరాలు తీరుస్తాం

- రాష్ట్ర పోలీసులకు మంచి పేరుంది
- ప్రతి పౌరుడూ సురక్షితంగా జీవిస్తున్నారన్న భరోసా ఉండాలి
- హోం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి

..మిగతా 2 లో



## ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీగా శక్తికాంతదాస్

- ఆర్బీఐ మాజీ గవర్నర్‌కు కీలక పోస్టు
- అధికారిక నోటిఫికేషన్ విడుదల

2 లో

## కేసీఆర్ లేకుంటే కేటీఆర్‌ను రాళ్లతో కొడతారు



- నీ బతుకంతా నా దగ్గర ఉంది జాగ్రత్త
- మీ అయ్య లేకుంటే నిన్ను కుక్కలు కూడా దేకవు
- కాంగ్రెస్‌కు లోపాయికారీ సపోర్ట్ చేస్తున్నది మీరే
- కేటీఆర్, రేవంత్ కేఆర్ బ్రదర్స్
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి తాను రక్షణ కవచంగా నిలిచానని... తామిద్దరం ఆర్ఎస్ బ్రదర్సేనంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. 'కేటీఆర్ కు పనీపాట లేదు. ప్రజలెవరూ దేకడం లేదు. ఎమ్మెల్సీ అభ్యర్థులే దొరకక ఎన్నికల బరి నుండి

..మిగతా 2 లో



## అంగన్‌వాడీల్లో 14,236 ఉద్యోగాలు

- రాష్ట్రంలో కొలువుల జాతర
- త్వరలో నోటిఫికేషన్ విడుదల
- 6399 టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టులు

5 లో

# రేవంత్, సంజయ్ ఆర్ఎస్ బ్రదర్స్

## సీఎంకు రక్షణ కవచంలా బండి సంజయ్

- రేవంత్ ఆర్ఆర్‌ట్యాక్స్ వసూలు చేస్తున్నారని మోడీనే చెప్పారు
- బండి సంజయ్‌కు చేతనైతే చర్యలు తీసుకోవాలి
- పాలన చేతకాని సన్నాని సీఎం రేవంత్
- సీఎం మూతిపై కొట్టేలా రాష్ట్ర ఆర్థిక ప్రగతి నివేదిక
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ప్రజలంతా ఆర్ఎస్ బ్రదర్స్ అని అనుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బండి సంజయ్ రక్షణ కవచంలో రేవంత్ రెడ్డి ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ వసూలు



..మిగతా 2 లో


# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం

## దోమలపెంట వద్ద కూలిన పైకప్పు

- సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులు
- ఇద్దరు ఇంజనీర్లు, ఆరుగురు కార్మికులు
- అంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారే
- 10 మంది కూలీలకు గాయాలు
- బోర్ డ్రిల్లర్ మిషన్‌తో పనులు చేస్తుండగా ప్రమాదం
- రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ టీమ్స్
- దగ్గరే ఉండి పర్యవేక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్, జూపల్లి
- టన్నెల్ ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి, అధికారులతో సమీక్ష
- సీఎంకు ప్రధాని మోడీ ఫోన్.. ఘటనపై ఆరా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గంలో ప్రమాదం చోటు చేసుకుంది. నాగర్ కర్నూలు వద్ద సొరంగంలో ఏర్పాటు చేసిన రింగ్‌లు కిందపడటంతో పైకప్పు కూలి సొరంగంలో 8 మంది కార్మికులు చిక్కుకుపోయారు. వీరిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఘటనా స్థలికి చేరుకుని సహాయకచర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 8.30 గంటల సమయంలో టన్నెల్ పైకప్పు మూడు మీటర్ల మేర కూలిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. టన్నెల్ పనుల్లో భాగంగా ఉదయం సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. కార్మికులు పని చేస్తుండగా.. ఉదయం 8.30 గంటల సమయంలో




ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెళ్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు

..మిగతా 2 లో

## నేడు పాకిస్థాన్ vs ఇండియా మ్యాచ్

- దుబాయ్ వేదికగా మధ్యాహ్నం 2.30కు
- ఎవరు గెలుస్తారోనని ఉత్కంఠ
- గత ఫైనల్‌ప్రతీకారం భారత్ తీర్చుకుంటుందా




5 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
23.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# తెలంగాణలో బర్డ్ ఫ్లూ

తరువాయి భాగం

సరఫరాను నియంత్రించినా కూడా తెలంగాణలోకి బర్డ్ ఫ్లూ ప్రవేశించింది. తెలంగాణలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదైంది. కేసు నమోదవడంతో కలకలం రేపుతోంది. ప్రస్తుతానికి ఒక కేసు నమోదు కాగా.. రెండు, మూడు రోజుల్లో కేసుల సంఖ్య పెరిగే అవకాశం ఉండడంతో ఆందోళన వ్యక్తమవుతోంది.

తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటి బర్డ్ ఫ్ల్ వ్యాధి నిర్ధారణ అయ్యింద. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో పది రోజులుగా కోళ్లు భారీ సంఖ్యలో మృతి చెందుతున్నాయి. మృతి చెందిన కోళ్లను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కి తరలించి పరీక్షలు చేయగా.. వాటిలో ఒకటి బర్డ్ ఫ్లూ కేసు నిర్ధారణ జరిగింది. ఈ విషయం అధికారులు ధ్రువీకరించడంతో ఆ గ్రామంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర భయాందోళన మొదలైంది. బర్డ్ ఫ్లూ నిర్ధారణ జరిగిన కోళ్ల ఫారం పరిధిలో కిలోమీటర్ ఉన్న కోళ్ల ఫారంతో గ్రామంలోని మిగతా కోళ్లను పరీక్షించారు. వాటి పరీక్ష ఫలితాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. రానున్న రోజుల్లో కేసుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

బర్డ్ ఫ్లూ నమోదైన ప్రాంతం పరిధిలోని పది కిలోమీటర్ల మేర సర్వలేన్ జోన్‌గా అధికారులు ప్రకటించారు. కిలోమీటర్ పరిధిలోని కోళ్ల అన్నిటిని పరీక్షించి కలెక్ట్ చేసి పరీక్షలు నిమిత్తం హైదరాబాద్ పంపించారు. ఈ కేసు నమోదుతో నేలపట్ల గ్రామంలో పోలీస్ పికెటింగ్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. నేలపట్ల పరిధిలో మొత్తం కిలోమీటర్ పరిధిలో ఐదు కోళ్ల ఫామ్స్ ఉన్నాయి. వాటిలో కూడా శాంపిళ్లు తీసుకుని ల్యాబ్ పరీక్షలకు పంపించారు. అయితే బర్డ్‌ఫ్లూ వ్యాపించినా కూడా చికెన్, గుడ్లు తినవచ్చని.. వాటి వలన ఎవరికీ ఎలాంటి హాని జరగదని అధికారులు చెబుతున్నారు. అయితే అధికారులు ఎన్ని చెప్పినా కూడా ప్రజల్లో భయాందోళన తీవ్రంగా ఉంది. దీని ఫలితంగా రెండు వారాలుగా హైదరాబాద్‌తోపాటు తెలంగాణవ్యాప్తంగా భారీగా చికెన్ విక్రయాలు తగ్గాయి. చికెన్ వ్యాపారం భారీ నష్టాల్లో కొనసాగుతోంది.

**నల్లగొండ జిల్లాలో 7వేల కోళ్లు మృతి..**

నల్గొండ జిల్లాలో కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఒక పౌల్ట్రీ ఫారంలో సుమారు 7000కోళ్లు చనిపోయాయని తెలుస్తుంది. ఒక్కసారిగా ఇన్ని కోళ్లు చనిపోవడంతో వాటికీ బర్డ్ ఫ్లూ సోకిందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కోళ్ల ఫారం యజమానులు చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడిక తీసి మట్టిలో పూడ్చిపెట్టారు. గత కొన్ని రోజులుగా వ్యాధికి గురైన ఈ కోళ్లకు చికిత్స అందించడం కోసం వారు హైదరాబాద్ నుంచి వైద్యులను పిలిపించి ప్రయత్నం చేసినప్పటికీ కోళ్లను మాత్రం కాపాడుకోలేకపోయారు. మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి వాటిని కాపాడే ప్రయత్నం చేసిన సదరు పౌల్ట్రీ ఫారం యజమాని ఒక్కసారిగా ఏడు వేల కోళ్లు మృతి చెందడంతో లబోదిబోమంటున్నాడు.

# పోలీసు శాఖ అవసరాలు తీరుస్తాం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం సచివాలయంలో హోంశాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధమవుతోందని.. రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయని ఈ మేరకు భద్రత విషయంలో హోం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది, ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారని.. అందుకు ఉన్నతాధికారులు, సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నివాసానికి క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి అవకాశం ఉందో వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఎం పోలీస్ ఉన్నతాధికారులను కోరారు.

సీఎస్ఆర్ నిధులు సమీకరించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోట అధికారులు ప్రయత్నం చేయాలని, పోలీస్ శాఖ బలోపేతానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గత ఏడాది కాలంగా పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీల వివరాలు పైన సమీక్షించారు. గ్రేహౌండ్స్, నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్, ఎక్స్ సర్వీస్ మెన్ మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాల పై సమావేశంలో నివేదిక సమర్పించారు. డీజీపీ జితేంద్ర మొత్తం శాఖ పరంగా రానున్నయ్యడానికి అవసరమైన బడ్జెట్ పై నివేదిక సమర్పించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా, డీ జీ అభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ సిటీ కమిషనర్ సివి ఆనంద్, రాచకొండ సి పి సుధీర్ బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్, సంజయ్ ఆర్ఎస్ బ్రదర్స్

తరువాయి భాగం

చేస్తున్నారని ప్రధాని మోదీ ఆరోపించారు. బండి సంజయ్‌కు చేతనైతే ఆర్ఆర్ టాక్స్‌పై చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే అమృత్ స్కాం నుంచి మొదలుకొని అనేక స్కామ్స్ పైన కేంద్రానికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. అసలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతుంది? రేవంత్ రెడ్డి బిజెపిలో చేరుతానని ఏమైనా లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారా అన్న విషయాన్ని స్పష్టం చేయాలి. కేంద్ర ప్రభుత్వం నిధులైన అమృత్ టెండర్లలో రేవంత్ రెడ్డి బావమరిది స్కాం చేసినా కేంద్రం ఎందుకు కాపాడుతుంది? రేవంత్ రెడ్డి మంత్రివర్గంలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడి చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టాలి..**


సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలన్నారు. తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర్ఖపు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్‌ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పాపం భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని.. ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు.

## ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీగా శక్తికాంతదాస్

విశాలభారతి, నేషనల్ బ్యూరో: ఆర్‌బీఐ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాని నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర నియామకాల కమిటీ సెక్రటేరియట్ అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని కేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ వెల్లడించింది. తమిళనాడు కేడర్‌కు చెందిన 1980 బ్యాచ్ విశ్రాంత ఐఏఎస్ అధికారి శక్తికాంతదాస్. ఆయన 2018 డిసెంబరు నుంచి ఆరేళ్లపాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా వ్యవహరించారు. అంతకు ముందు ఆయన రెవెన్యూ, ఆర్థిక వ్యవహారాల విభాగాల్లో కార్యదర్శిగా పనిచేశారు. పదవీ విరమణ అనంతరం 15వ ఆర్థిక కమిషన్ సభ్యుడిగా, జీ20 షెర్పాగానూ వ్యవహరించారు. నాలుగు దశాబ్దాలకుపైగా (42 సంవత్సరాలపాటు) పాలనాపరంగా పలు విభాగాల్లో పనిచేసిన అనుభవం ఆయన సొంతం. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలులోనూ శక్తికాంతదాస్ కీలక పాత్ర పోషించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన శక్తికాంత దాస్ ఆర్థిక మంత్రిత్వ శాఖలో సుదీర్ఘకాలం పనిచేశారు. మొత్తంగా 8 కేంద్ర బడ్జెట్ల తయారీలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అంతేకాదు ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ), న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ), ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ)ల్లో ఇండియాస్ ఆల్టర్నేటివ్ గవర్నర్‌గా పనిచేశారు.

# డీటీసీపీ లే అవుట్ పేరిట... జీపీ ప్లాట్ల విక్రయం

- పాత కాలం నాటి అనుమతుల పేరిట యథేచ్ఛగా దందా
- జీపీ అనుమతులతో 91లో వెంచర్
- డీటీసీపీ అనుమతులు ఉన్నాయంటూ విక్రయం
- అనుమాన స్పదంగా విజయ్స్ జేబీ ఇన్ ఫ్రా వ్యాపారం




విశాలభారతి, హైదరాబాద్ :

పేరుకు డీటీసీపీ లే అవుట్ కానీ నిబంధనలు వర్తించవు. కాగితాలపై ప్లాట్లకు స్కెచ్ గీసిన డిమాండ్ ఉన్న ప్లాట్ల అమాయకులకు కట్టబెడతారు. అలా తమకు ఎప్పటి నుంచో డీటీసీపీ అనుమతులు ఉన్నాయంటూ చెబుతూనే... గ్రామ పంచాయతీ అనుమతులతో వెలిసిన వెంచర్‌లో ప్లాట్లను జనాలకు కట్టబెడుతూ విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా గ్రూప్ అనే సంస్థ సొమ్ము చేసుకుంటోంది. అడిగే వాళ్లు లేక, అధికారుల ఆలసత్వానికి అనుమతులపై కల్లబొల్లి మాటలతో పబ్బం గడిపేస్తోంది. చౌటుప్పల్ మండలానికి సమీపంలో తూప్రాన్ పేట్ గ్రామంలో జేబీ ఇన్ ఫ్రా గ్రూప్ బాగోతాలపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే తమ వెంచర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయంటూ చెప్పుకోగా... అసలు కంపెనీ పేర్కొంటున్న సర్వే నెంబర్లతో ఎలాంటి అనుమతులు లేవని తెలిసింది. ఇక రేరా గుర్తింపు కూడా ఉందని చెప్పుకుంటూ జనాలను నమ్మిస్తుండగా... కేవలం ఆ సంస్థ రేరా అనుమతుల కోసం దరఖాస్తు చేసి, తమ లే అవుట్‌కు అన్ని గుర్తింపులు ఉన్నాయంటూ మార్కెటింగ్ చేసుకుంటూ... ప్రీ లాంచ్ వ్యాపారానికి తెర లేపింది. అలా ఒకటో రెండో, ప్లాట్లు అనుకుంటే పొరపాటే. ఏకంగా వందల ఎకరాల్లో ఎలాంటి అనుమతులు, గుర్తింపు లేకుండా ప్లాట్లను విక్రయిస్తోంది.

**ఆ అనుమతులైనా నిజమైనవేనా?**

ఇటీవల విజయ్స్ జేబీ ఇన్ ఫ్రా గ్రూప్ ప్రీ లాంచ్ వ్యవహారాలు బయటపడటంతో... ఆ వెంచర్ గురించి మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల తమ కంపెనీపై వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలేనని ఆ సంస్థ ఎండీ కొట్టి పారేశారు. అదే సమయంలో 1991లోనే గ్రామ పంచాయతీ అనుమతులతో తాము 100 ఎకరాల విస్తీర్ణంలో లే అవుట్ డెవలప్ చేశామన్నారు. అయితే డీటీసీపీ నిబంధనల ప్రకారం జీపీ లే అవుట్లన్నీ కూడా అక్రమాలే. కానీ ఆ ప్లాట్లను కూడా జీపీ అనుమతుల పేరిట బుకాయిస్తూ సొమ్ము చేసుకుంటంది. దాని పక్కనే మళ్లీ ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు డీటీసీపీ అనుమతులు తీసుకుని మరో వెంచర్ డెవలప్ చేస్తూ... ఆ అనుమతుల పేరిట జీపీ లే అవుట్ ప్లాట్లను విక్రయిస్తున్నట్లుగా తెలిసింది. ఇక 91లో డీటీసీపీ అనుమతులతో వెంచర్ డెవలప్ చేశామని, దీనికి ఉన్న ఎల్పీ నెంబర్‌ను మార్కెటింగ్ కోసం ఏర్పాటు చేసే ఫ్లెక్సీలపై ప్రచురిస్తున్నారే తప్పా... కొనుగోలుదారులకు పాత కాలం నాటి అనుమతులను చూపి బుట్టలో వేసుకున్నారు. దీంతో విషయం పూర్తిగా తెలియక కష్టార్జితాన్ని అక్రమ వెంచర్ల పేరిట ఖర్చు చేయాల్సి వస్తుందని పలువురు కొనుగోలుదారులు వాపోయారు. అసలు ఆ కంపెనీ చెబుతున్నట్లుగా ఆ వెంచర్‌కు డీటీసీపీ అనుమతులే లేవని సమాచారం. అయితే రేరా గుర్తింపు లేకుండా యథేచ్ఛగా జరుగుతున్న క్రయవిక్రయాలపై రేరాను ఆశ్రయించగా... రేరా పోర్టల్‌లో ఈ సంస్థ తూప్రాన్ పేట్‌లో అమ్ముతున్న వెంచర్‌కు ఎలాంటి గుర్తింపు లేదని తెలిసింది. కానీ అన్ని అనుమతులు ఉన్నాయని, రేరా ఆమోదం తెలిపిందంటూ విక్రయాలు జరుపుతున్నా... జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.



# కేసీఆర్ లేకుంటే కేటీఆర్‌ను రాళ్లతో కొడతారు

తరువాయి భాగం

పారిపోయినోడు. కాంగ్రెస్‌కు లోపాయికారీ సపోర్ట్ చేస్తున్నది మీరే. అందుకే కాళేశ్వరంలో, ఫోన్ ట్యాపింగ్, బామ్మర్ది ఫాంహౌజ్‌లో డ్రగ్స్ కేసు, ఫార్ములా ఈ రేసు స్కాంలో ఖచ్చితమైన ఆధారాలున్నా మిమ్ముల్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. అంటే నిజమైన కేఆర్ బ్రదర్స్ (కేటీఆర్, రేవంత్ రెడ్డి) మీరే' అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.

**నోరు హద్దుల్లో పెట్టుకో..**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోరు హద్దుల్లో ఉంచి మాట్లాడుకోవాలి అని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. 'నీ దొంగ నాటకాలు బంద్ చేయ్. నీది బిచ్చపు బతుకు. ఇంకా నీ అహంకారం పోలే. నీ బతుకంతా నా దగ్గర ఉంది. పర్సనల్‌గా పోవద్దని నేను ఆగుతున్నా. సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా. నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నువ్వు'అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. 'కేసీఆర్ లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేకవు. కేసీఆర్ అనేటోడు లేకపోతే నిన్ను రాళ్లతో కొడతారు. అమెరికాలో చిప్పలు కడిగినోడివి. తెలంగాణ ఉద్యమం తీవ్ర స్థాయిలో జరుగుతుంటే ఇక్కడికి వచ్చి ఉద్యమం పేరు చెప్పి టిక్కెట్లు దండుకున్నోడివి. నీలా అయ్యపేరు చెప్పి బతుకతలే' అంటూ కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**ఏటీఎంలా బీఆర్ఎస్..**

'రాజకీయాల్లో నేనొక సామాన్య కార్యకర్తను. కింది స్థాయి నుండి ఉద్యమాలు చేసి లాఠీదెబ్బలు తిని జైళ్లకు పోయి ఈ స్థాయికి వచ్చాను'అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. 'మీ అయ్య ఉద్యమకారుడిగా చలామణి అవుతుంటే ఇక్కడ దోశలేసినట్లు ఫోజులిచ్చి సిరిసిల్లలో మహేందర్ రెడ్డికి దక్కాల్సిన టిక్కెట్‌ను గుంజుకుని పోటీ చేసి నీ సొంత పార్టీ నాయకులనే మోసం చేసిన చరిత్ర నీది. నువ్వు అవినీతి పరుడివే. రేవంత్ రెడ్డి అవినీతి పరులే. కాంగ్రెస్ పై కొట్లాడేది బీజేపీయే. అందుకే మీ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారు. మీరు చేసిన అవినీతికి అరెస్ట్ కాకుండా ఉండేందుకు కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వద్దకు పోయి డబ్బులు ఇచ్చి వస్తున్నడు'అని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. 'కాంగ్రెస్‌కు మీ పార్టీ ఏటీఎంలా మారింది. నువ్వు ఇంకోసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. యూజ్ లెస్ ఫెలో... నోరుంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే రాళ్లతో కొడతరు. నీలెక్క పైసలిచ్చి బీరు, బిర్యానీలతో సభలు పెట్టి పార్టీ నడిపే చరిత్ర బీజేపీది కాదు' అని కేటీఆర్‌కు కేంద్రహోంశాఖ మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం



తరువాయి భాగం

చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు ప్రత్యేక హెలికాప్టర్‌లో టన్నెల్ వద్దకు వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న 8 మంది కార్మికులు ఇతర రాష్ట్రానికి చెందిన వారుగా గుర్తించారు.

**8 మంది చిక్కుకున్నారు: మంత్రి ఉత్తమ్**

టన్నెల్ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. ఉదయం 8 గంటలకు కార్మికులు సొరంగం లోపలికి వెళ్లారని, ఉదయం 8.30 గంటలకు బోరింగ్ మెషీన్ ను ఆన్ చేశారని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. 20 మీటర్లు డ్రిల్లింగ్ చేయగానే టన్నెల్ లోకి నీళ్లు లీక్ అయ్యాయని వివరించారు. టన్నెల్ లో ఒకవైపు నుంచి నీరు లీక్ కావడంతో మట్టి కుంగిపోయిందని తెలిపారు. బోరింగ్ మెషీన్ ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టాడని, దాంతో బోరింగ్ మెషీన్ వెనకున్న 42 మంది కార్మికులను బయటికి పంపించివేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బోరింగ్ మెషీన్ కు ముందున్న 8 మంది బయటికి రాలేక టన్నెల్ లోపల చిక్కుకున్నారని తెలిపారు. వారిలో ఇద్దరు విదేశీ ఇంజినీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. విదేశీ ఇంజినీర్లు మినహా మిగిలిన వారు యూపీ, ఝార్ఖండ్ కు చెందిన వారు అని వివరించారు. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని ప్రాణాలతో కాపాడేందుకు సర్వశక్తులా కృషి చేస్తున్నామని అన్నారు. 14 కిలోమీటర్ల లోపల ఉన్నందున సహాయ చర్యలు క్లిష్టంగా మారాయని తెలిపారు. ఇలాంటి ఆపరేషన్స్ లో నిపుణలైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని తీసుకువస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇండియన్ ఆర్మీ, రెస్క్యూ టీమ్ సహాయాన్ని కూడా కోరినట్లు మంత్రులు తెలిపారు. నేటి రాత్రికి రెస్క్యూ బృందాలు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు.

**ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ వద్ద పై కప్పు కూలి పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. ప్రమాదం జరిగిన తీరును... అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం ఘటన, ప్రస్తుత పరిస్థితిపై పూర్తి వివరాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు సహాయక చర్యల్లో మరింత వేగం పెంచాలని సీఎం సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్ఆర్డీఎఫ్ బృందాలు ప్రమాద స్థలికి చేరుకోనున్నాయని సీఎంకు ఉత్తమ్ వివరించారు. సహాయక చర్యలు చేపట్టే విషయంలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు.

**సీఎంకు ఫోన్‌చేసి ప్రధాని మోదీ ఆరా..**

ప్రధాని మోదీ సీఎం రేవంత్ కు ఫోన్ చేశారు. శ్రీశైలం ఎస్ఎల్ బీసీ టన్నెల్ లో ప్రమాదం పై ఆరా దీశారు. సొరంగంలో చిక్కుకున్న 8 మంది కోసం సహాయక చర్యలు చేపట్టామని రేవంత్ మోదీకి చెప్పారు. ఘటనా స్థలంలో మంత్రులు ఉత్తమ్, జూపల్లి పర్యవేక్షిస్తున్నారని మోదీకి వివరించారు. సహాయక చర్యల కోసం వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని పంపిస్తామని మోదీ చెప్పారు. సహాయక చర్యలకు అవసరమైన అన్ని విధాల సాయం చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని రేవంత్ కు హామీ ఇచ్చారు మోదీ.












# నిస్వార్థ సేవకుడు... ఆదర్శ నాయకుడు మన కేహెచ్‌పీ



## ఉమ్మడి వరంగల్ జిల్లాలో అరుదైన నేతగా గుర్తింపు

## పార్టీలకతీతంగా ప్రజా సేవలో ముందండే నాయకుడు

## తొర్రూర్ మండలంలో అరుదైన లీడర్ కాకిరాల హరిప్రసాద్

## ఆయన పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక కథనం.

ప్రజా ఉద్యమాలతో మొదలై, స్వరాష్ట్ర సాధనలో కీలకమైన టీఆర్ఎస్ పార్టీలోకి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి అడుగు పెట్టిన తొలి వ్యక్తి ఆయన. సమస్య ఏదైనా, పోరాటం ఎక్కడైనా రాజకీయాలకతీతంగా ఆయనకే ప్రాధాన్యత. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా, తొర్రూర్ మండల వాసిగా స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు ఆయన ఎంతో మంది అభ్యర్థుల గెలుపుకు క్రియాశీలక పాత్రను పోషించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీడీపీ నుంచి బయటకు వచ్చిన ఆయన ఉద్యమ అజెండాతో స్వరాష్ట్ర సాధనలో ఉద్యమాల్లో కొనసాగారు. పదవులు ఆశించకుండా... పాలకుల గెలుపు కోసం పార్టీ విధానాలకు కట్టుబడి అహర్నిశలు సాధారణ కార్యకర్త వలే కృషి చేశారు. అలా ఉమ్మడి రాష్ట్రంలో మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం ఇప్పటికీ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. పార్టీలతో సంబంధం లేకుండా, ఆపత్కాలంలో రాజకీయ ప్రత్యర్థులను కూడ అక్కున చేర్చుకుని చేయూతనిచ్చే నిస్వార్థమైన రాజకీయ చతురతతో ప్రత్యర్థి పార్టీలోనూ ఆయనకు మంచి దోస్తులను సంపాదించిపెట్టింది. కేవలం జిల్లా రాజకీయాలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజాసేవలో, సామాజిక కార్యక్రమాల్లో, ఆపదలో ఉన్న వారందరికి ఆప్తుడయ్యే కాకిరాల హరిప్రసాద్ రావు(కేహెచ్‌పీ) పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక కథనం.

**విశాలభారతి, వరంగల్ జిల్లా :**

తొర్రూరు మండల కేంద్రానికి చెందిన కాకిరాల హరిప్రసాద్ రావు వ్యవసాయ ఆధారిత బ్రాహ్మణ కుటుంబం నుంచి వచ్చారు. అప్పటికే వంద ఎకరాలకు భూస్వామ్య నేపథ్యం ఉన్న ఆయనపై మేనమామ అయిన సీపీఐలో క్రియాశీలక నాయకుడిగా ఎదిగిన వెంకట్ రామన ర్సయ్య ప్రభావం ఎంతగానో ఉంది. అదే ఆయన్ను చిన్నతనంలోనే విద్యార్థి నాయ కుడిగా నిలిచేలా చేసింది. మేనమామ స్ఫూ ర్తితో ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాలు, పోరాటాల్లో విద్యార్థి దశ నుంచి హరిప్రసాద్ చురుకైన పాత్రను పోషించారు. తొర్రూర్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత టీడీపీ నుంచి రాజకీయాల్లోకి అడుగు పెట్టారు.

**మలి దశ ఉద్యమంలో టీఆర్ఎస్ తొలి నాయకుడు...**

మలి దశ ఉద్యమం ఊపిరి పోసుకుంటు న్న సమయంలో... ఉద్యమాల పురిటి గడ్డ, విప్లవ వేదికలకు నిలయమైన ఉమ్మడి వరంగల్ జిల్లాలో టీఆర్ఎస్ సభ్యత్వం తీ సుకున్న తొలి వ్యక్తిగా నిలిచారు. 2001లో టీఆర్ఎస్ జెండా పట్టి, జిల్లాలో ఉద్యమా నికి ఊపిరి పోశారు. అప్పటికే టీడీపీలో జిల్లా రాజకీయాలతో వరంగల్‌లోనే ఆనతికాలంలోనే గుర్తింపు పొంది యువ నాయకుడిగా ఎదిగారు. కానీ ఆ పార్టీ విధా నాలకు బయటకు వచ్చి స్వరాష్ట్ర సాధనయే అజెండాగా, గులాబీ జెండాతో ఊరూరా తిరుగుతూ టీఆర్ఎస్ పార్టీ వ్యవహారాల్లో ఉమ్మడి జిల్లా కేంద్రంగా ముఖ్య పాత్రను పోషించారు. అదే సంవత్సరంలో వచ్చిన స్థానిక ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ 13 ఎంపీటీసీ లు గెలుచుకోవడంలో ఆయనదీ ముఖ్యమైన పాత్ర. చెన్నూర్ నియోజకవర్గంతోపాటు, తొర్రూర్ మండల పరిధిలో పార్టీ బలోపే తానికి విశేషంగా కృషి చేశారు. అప్పటికే ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్ దృష్టిని ఆకర్షించిన హరిప్రసాద్... 2004లో వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో దుగ్గిర్యాల శ్రీనివాస్ రావు గెలుపు బాధ్యతను భుజాన వేసుకుని, పార్టీ గెలుపుతో జిల్లాలోనే బీఆర్ఎస్ జెండాను రెపరెపలాడించడానికి అహర్నిశలు కృషి చేశారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి పరిమితం కావడంతో... ఐదుగురు ఎంపీటీసీలు, ఆరుగురు సర్పంచులతో నియోజకవర్గంలో టీఆర్ఎస్ జెండా పట్టారు. కాంగ్రెస్ పార్టీతో ఉంటూ గ్రామ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా ఆయన ఆధ్వర్యంలో చేప ట్టిన ఆందోళనలు, హర్తాళ్లు, పోరాటాలతో అప్పట్లో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పెద్దలకే వణుకుపుట్టేలా చేశారు. ఏకంగా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పర్యటన ను అడ్డుకుని నియోజకవర్గ బాధ్యతలను భుజాన వేసుకున్నారు. స్వరాష్ట్ర సాధనకై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిరసనగా టీఆ ర్ఎస్ అగ్రనాయకత్వం ఇచ్చిన పిలుపును శిరసావహిస్తూ, నియోజకవర్గ ఇంచార్జి బా ధ్యతలను స్వీకరించారు. ఏకంగా 20 భారీ సమావేశాలను నిర్వహించారు. ఉద్యమ నేత దేశపతి శ్రీనివాస్‌తో కలిసి ఉద్యమ అవశ్యకత, స్వరాష్ట్ర సాధన, తెలంగాణ ఏర్పాటుపై ప్రజలను జాగరుకులను చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాష్ట్ర విభజన ఉద్యమాన్ని రగిలించారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం చేస్తూ... సభ్య నమోదుతోనే ప్రత్యర్థి పార్టీల నాయకులకు ముచ్చెమటలు పట్టించిన హరిప్రసాద్.... బైక్ ర్యాలీలు, పాదయాత్ర లు, గ్రామ పర్యటనలతో టీఆర్ఎస్ పార్టీని బూత్ లెవల్ నుంచి బలోపేతం చేయడంలో నియోజకవర్గంలో ఆయన సేవలను ఇప్పటి కీ గుర్తు చేసుకుంటారు. అదే ఉద్యమ స్ఫూర్తి తో మహాకూటమి నుంచి పోటీ చేసిన ఎర్ర బెల్లి దయాకర్ రావును గెలుపు తీరాలకు చేర్చారు. నిరాహార దీక్షలు, రాస్తారోకోలతో తెలంగాణ ఏర్పాటులో కాంగ్రెస్ కుట్రలను ఎండగట్టారు. 200613 వరకు నియోజ కవర్గ పరిధిలో నిర్వహించిన తెలంగాణ విద్రోహ దినం కార్యక్రమాలను అట్టహాసం గా నిర్వహించి.. స్వరాష్ట్ర సాధన అవసరాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలిసేలా కా ర్యక్రమాలను ఏర్పాటు చేశారు. 2004లో, 2007లో వరంగల్ వేదికగా కేసీఆర్ నిర్వహించిన భారీ బహిరంగ సభల్లోనూ హరిప్రసాద్ ముఖ్య పాత్ర పోషించారు. జిల్లాలోని ఉద్యమ నాయకులు, తెలంగా ణవాదులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రత్యేక రాష్ట్ర సాధనకై తన స్థాయికి మించి కృషి చేయడమే... ఆయనకు అన్ని పార్టీల్లో నూ సముచిత గౌరవం దక్కేలా చేసింది. 2007లో మరోసారి వచ్చిన లోకల్ బాడీ ఎన్నికల్లోనూ 4 ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీ పదవులను టీఆర్ఎస్ గెలిచిందంటే.. హరిప్రసాద్ చేసిన సేవలే కారణమని ఇప్పటికీ పలువురు టీఆర్ఎస్ నాయకులు చెబుతుంటారు. ఉవ్వెత్తున్న ఎగిసిపడుతున్న తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన వేసిన అడుగులు ఉమ్మడి జిల్లాలో టీఆర్ఎస్‌ను మరింత ధృఢంగా నిలిచేలా చేసింది. ఇక ఉద్యమ నాయకుడిగా, టీఆర్ఎస్ పార్టీలో ముఖ్య నేతల్లో ఒకరిగా ఎదిగిన హరిప్ర సాద్... 201213లో మినిస్టర్ క్వార్టర్స్‌పై ఉద్యమకారుల ముట్టడించి కాంగ్రెస్ పార్టీ



నాయకులకు ముచ్చెమటలు పట్టించారు. అదే స్ఫూర్తిగా తొలితరం ఉద్యమ నాయకు లైన కొండా లక్ష్మణ్ బాపూజీతో కలిసి బస్సు యాత్ర నిర్వహించి ఆయన్ను ఘనంగా సత్క రించారు. ఇక గల్లీ నుంచి జిల్లా స్థాయికి ఉద్యమాలతో ఆనతికాలంలోనే ఎదిగిన హరిప్రసాద్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఏకంగా మూడు భారీ సమావేశాలను నిర్వ హించే స్థాయికి చేరుకుని జిల్లా నాయకుల ను నివ్వెర పోయేలా చేశారు. ఇక జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటులోనూ ప్రధాన పాత్ర పోషించిన ఆయన... వేలాది మందితో కలిసి భారీ ర్యాలీలు నిర్వహించి టీఆర్ఎస్ పార్టీ విధానాలను గ్రామగ్రామానికి తీసుకెళ్లే క్రమంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ఉద్యమ నాయకుడిగా నిలిచారు. అదే ఆయనకు ఉద్యమ నాయకుడిగా గుర్తింపు తెచ్చిపెట్టింది. కేవలం పార్టీ పదవులు ఆశిం చకుండా ఆయన చేసిన కృషితో అలయ న్స్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్‌ను ఏకగ్రీవం చేసుకునే స్థాయికి ఎదిగారు. అలా 2007 09 వరకు టీఆర్ఎస్ స్టేట్ సెక్రటరీగా, ఎయిర్ పోర్టు ఆథారిటీ ఆఫ్ ఇండియా డైరె క్టర్‌గా, తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇంఛార్జి బాధ్యత లతో, వరంగల్ జిల్లా పార్టీ స్పోక్స్ పర్సన్ స్థాయికి ఎదిగారు. ఇక ప్రజా సంఘాలతో కలిసి తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా, దిలీప్ కుమార్‌తో కలిసి తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ వైస్ ప్రె సిడెంట్ హోదాలో పదవీ బాధ్యతలను స్వీక రించారు. అదే సమయంలో అజిత్ సింగ్‌తో సన్నిహిత సంబంధాలు ఏర్పడేలా చేసింది. అదే స్ఫూర్తితో స్వరాష్ట్ర అవశ్యకతను వివ రిస్తూ శ్రీకృష్ణ కమిటీకి 84 పేజీల లేఖను సంధించారు.

**రైతులకు ఎనలేని సేవలు...**

స్వతహాగా రైతు కుటుంబం నుంచి వచ్చిన హరిప్రసాద్... వ్యవసాయ రంగంలో ఎదురై తున్న సమస్యలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉన్నారు. అందుకే పీఏసీ చైర్మన్‌గా ఏక గ్రీవంగా ఎన్నికైన తర్వాత సోసైటీని ఆర్థిక పరిపుష్టి చేయడంలోనూ ముఖ్య భూమికను పోషించారు. తొర్రూర్ మార్కెట్ కమిటీ చై ర్మన్‌గా సేవలు అందించిన సమయంలోనే రైతులు ప్రధానంగా ఎదుర్కొనే మద్దతు ధర, ఎరువుల కొరత, పంట రుణాల ఇబ్బందుల ను కళ్లారా చూసి చలించిపోయిన సందర్భం లోనే... అతి తక్కువ వడ్డీతో రైతులకు పంట రుణాలు మంజూరు చేసే స్థాయికి సోసైటీని డెవలప్ చేశారు. ఒకప్పుడు రెండు కుర్చీలు, రూ. 25వేల బ్యాలెన్స్ ఉండే సోసైటీని 30గ్రామాల పరిధిలోని రైతులకు చేరువ య్యేలా పనిచేశారు. 2020లో పీఏసీ చైర్మ న్‌గా గెలిచిన తర్వాత తెలంగాణలోనే అత్యు త్తమ సోసైటీగా అగ్రస్థానంలో నిలపడంలో ఆయన చేసిన ఇప్పటికీ ప్రతి ఒక్కరిని నివ్వెర పోయేలా చేస్తోంది. 40 కోట్ల టర్నోవర్, కోటి న్నర ఆదాయంతో, 6 ఎరువుల దుకాణాలు, ఎకరం విస్తీర్ణంలో సోసైటీ భవనం, కోటి రూ పాయలతో గోడౌన్, 2.5కోట్లతో రైస్ మిల్, డీజిల్ బంక్ ఏర్పాటు చేసుకునే స్థాయికి తీసుకువచ్చారు. దేశంలోనే తొలిసారిగా జపాన్‌కు చెందిన ఫామ్ రైజింగ్ వన్ అనే కంపెనీతో నేరుగా రైతుల కళ్లాల వద్దనే వ్య వసాయ ఉత్పత్తులను విక్రయించుకునేలా ఒప్పందం కుదుర్చుకోవడంలో హరిప్రసాద్ చేసిన కృషి... ఆ రైతు సంఘాన్ని దేశంలోనే ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది. ఇలా నిధుల్లేక విలవిలలాడుతున్న సోసైటీని ఆర్థికంగా పరిపుష్టి చేసి, రాష్ట్రంలోనే అత్యధిక టర్నో వర్ సాధించిన సోసైటీగా నిలిపారు. ఇక ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తన సోసైటీలో రూ. 16 కోట్ల రుణ మాఫీ జరిగిం దంటే.. ఆయన హయాంలో సోసైటీ ఆర్థిక కార్యాకలాపాలన్నీ గాడిలో పెట్టారు. ఇప్ప టికీ పంట రుణాలు, రూ. 10 కోట్లకు పైగా మార్టిగేజ్, డెవలప్మెంట్ లోన్లను మంజూరు చేసే స్థాయికి సోసైటీ ఎదిగిందంటే హరిప్ర సాద్ కృషితోనే సాధ్యమైంది. లాభాపేక్ష లేకుండా, దళారుల చేతిలో మోసపోతున్న రైతులను ఆదుకునేలా మార్కెట్ ధరతో,




అతి తక్కువ రవాణా, నిర్వహణ ఖర్చులతో రైతుల పొలాల వద్దనే పంట ఉత్పత్తులను కొనుగోలు చేసే స్థాయికి సోసైటీని తీసుకువ చ్చారు. ప్రస్తుతం 14 మంది సోసైటీ ద్వారా జీవనోపాధి కల్పిస్తుండగా... ఏడాదికి కోటి న్నర ఆదాయాన్ని సోసైటీ పొందుతుందం టే హరిప్రసాద్ హయాంలోనే సాగింది. రానున్న రోజుల్లో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో... ఎరువులను ఎంఆర్‌పీ ధరలకే విక్రయిస్తుం డగా... తక్కువ ఛార్జీలతో డోర్ డెలివరీ చేసే విధానాన్ని అమలు చేయాలనే సంకల్పంతో ఉన్నారు.

**రాజకీయాల్లో చెరగని ముద్ర...**

విశ్వసనీయత కలిగిన వ్యక్తిగా, పార్టీ నిబ ద్ధుడిగా ఉంటే హరిప్రసాద్ రాజకీయాల్లో చెరగని ముద్రను వేశారు. అలా మూడు పర్యాయాలు ఎర్రబెల్లి దయాకర్ రావు గెలు పునకు, ఒకసారి డీఎస్ఆర్ గెలుపు కోసం, ఇటీవల పాలకుర్తి నియోజకవర్గం పరిధిలో ఎన్ఐఆర్‌గా రాజకీయాల్లోకి వచ్చిన ఝాన్సీ కుటుంబానికి అండగా నిలిచి, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కట్టుబడి పని చేశారు. టీడీపీలో ఉన్నప్పటి నుంచి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినా... నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండే హరిప్రసాద్... ఏనాడూ పార్టీ పదవుల కోసం వెంపర్లాడలేదు. కానీ రాజకీయంగా తన ఉనికి చాటుతూ... ప్రజా సేవకే ప్రాధాన్యతనిచ్చారు. ఇక పార్టీలో వ్యవస్థాగత విషయాల్లో తీసుకునే కీలక ని ర్ణయాలు ఆయన సారథ్యంలో జరిగాయం టే... పార్టీపై ఆయన చూపిన విశ్వాసంతోనే సాధ్యమైందనేది తెలిసిపోతుంది. అలా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గాన్ని కైవసం చేసుకుందంటే... 50 గ్రామాల పరిధిలో హరిప్రసాద్‌కు ఉండే ఆత్మీయ సంబంధా లతోనే సాధ్యమైందని నియోజకవర్గంలోని రాజకీయ నాయకులు ఇప్పటికీ చెప్పుకుం టారు. అదే యశస్విని గెలుపును మరింత సులభతరం చేసిందని విశ్లేషిస్తుంటారు.

### ఆపత్కాలంలో ఆత్మీయుడు...

కుటిల రాజకీయాలతో నిండిన ప్రస్తుత సమయంలోనూ నిస్వార్థంగా ప్రజా సేవ చేసే నాయకులు అరుదుగా కనిపిస్తారు. కానీ ప్రజా సేవకే అంకితమై, ఆపత్కాలంలో అందరికీ ఆత్మీయుడు అనిపించుకునే నాయకులు మాత్రం కొందరే ఉంటారు. అలాంటి వారిలో హరిప్రసాద్ ఒకరు. నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఆపద వచ్చినా, ఎవరింట్లో శుభకార్యం జరిగిన తన వంతు సాయంతో ముందు నిలుస్తారు. అలా ఎంతో మంది పెళ్లిళ్లు, వేడుకులు, అంత్యక్రియలకు సైతం తోచిన సాయం చేసి ఆత్మీయుడయ్యారు. ఇక ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే రాజకీయాల్లో వచ్చినా... ఇక్కడుంటే పరిమితుల్లోనూ తనవారికి అండగా నిలిచారు. అలా నియోజకవర్గ ప్రజలు దీర్ఘకాలిక వ్యాధులు, అనారోగ్య సమస్యలతో మంచాన పడి, వైద్యం చేయించుకుకోలేని పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వం నుంచి సాయం అందించేలా తనవంతు కృషి చేశారు. అలా వైద్యం కోసం హైదరాబాద్ కోసం వచ్చేవారికి వసతి, భోజన సదుపాయం ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేశారు.



### అమ్మ పేరిట సేవా కార్యక్రమాలు...

తన తల్లి అయిన అనసూయ పేరిట ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలనేది హరిప్రసాద్ చిరకాల కోరిక. త్వరలోనే అనసూయ పేరిట ట్రస్ట్‌ను స్థాపించి పేద, మధ్యతరగతి వర్గాలకు తోచిన విధంగా సేవలు అందిస్తానని, ఇక పదవుల కోసమే స్వార్థ రాజకీయాల్లోకి వచ్చేవారికి చెంప పెట్టులా ప్రజలకు సేవలు అందించే వేదికగా ఈ ట్రస్ట్‌ను తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా అన్నదాన కార్యక్రమాలు, పేద కుటుంబాలకు చెందిన ఆడ పిల్లల పెళ్లిళ్లకు పుస్తె-మట్టెలు, భోజన ఖర్చులను అందించే ప్రణాళికలు ఉన్నాయని, వ్యక్తిగత ఛరిస్మాతో పార్టీకి అవసరమైన సేవలు అందించేందుకు అందరికీ కంటే ముందుండే హరిప్రసాద్ నేటితరం రాజకీయ నాయకులకు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు.



హైదరాబాద్ కేంద్రంగా నెలకొని ఉన్న రియాల్టీ అమ్మకాల్లో స్తబ్ధత తొలగి, క్రమంగా రెసిడెన్షియల్, కమర్షియల్ రంగాల్లో అమ్మకాలు పుంజుకొంటున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా తొలిసారి రియల్ ఎస్టేట్ స్థితిగతులపై క్రెడాయ్ హైదరాబాద్, సీఆర్ఈ మ్యాట్రిక్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హౌజింగ్ రిపోర్ట్, హైదరాబాద్ ఆఫీస్ రిపోర్ట్ ఫలితాలను ఆవిష్కరించారు. ఈ నివేదిక ఆధారంగా రెసిడెన్షియల్, కమర్షియల్ సెగ్మెంట్ అమ్మకాలకు మహానగరం ప్రధాన కేంద్రంగా ఉందనీ, దేశంలోని అన్ని మెట్రో నగరాల కంటే బేషుగ్గా లీజ్, అమ్మకాలను ఆకట్టుకుంటోందనీ తేలింది. రిజిస్ట్రేషన్, రేరాలో నమోదైన అప్లికేషన్ల ద్వారా వాస్తవిక సమాచారం ద్వారా రూపకల్పన చేసిన రిపోర్ట్ హైదరాబాద్ రియాల్టీపై ఉన్న అనుమానాలను తొలగించింది.

# రియాల్టీ... బౌన్స్ బ్యాక్

## హైదరాబాద్ కేంద్రంగా పుంజుకుంటున్న రియల్ ఎస్టేట్

### రెసిడెన్సియల్, కమర్షియల్ అమ్మకాల్లో పురోగతి

### వెస్ట్ సిటీ తరహాలో నగరం నలువైపులా రియాల్టీ మార్కెట్

### ఫార్మా సిటీ ఏర్పాటుతో సౌత్ ఈస్ట్ ప్రాంతానికి డిమాండ్

### నగరంలో పెరిగిన ఆఫీస్ స్పేస్ అమ్మకాలు

### క్రెడాయ్-సీఆర్ఈ మ్యాట్రిక్స్ ఆధ్వర్యంలో సమగ్ర నివేదిక


విశాలభారతి, హైదరాబాద్:
నగరంలో రెసిడెన్షియల్, ఆఫీస్ స్పేస్ అమ్మకాలపై జోన్ల వారీగా విశ్లేషిస్తూ... మార్కెట్ స్థితిగతులను గణాంకాలతో సహా ఈ నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక ద్వారా 2023 నాలుగో త్రైమాసికంతో పోల్చితే 2024 చివరి త్రైమాసికం నాటికి సగటున మార్కెట్ విలువ 17శాతం పెరిగినట్లుగా తేలింది. ముఖ్యంగా ఈ వృద్ధి నార్త్ వెస్ట్ ప్రాంతంలోనే అత్యధికంగా 20శాతం ఉన్నట్లుగా పేర్కొంది. ఇక 2024 చివరి నాటికి 17మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే గ్రేడ్ ఏ/ఏ+ ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వచ్చింది. ఇందులో అత్యధిక వాటా గచ్చిబౌలి కేంద్రంగా 58శాతం మేర సరఫరా ఉందనీ వెల్లడైంది. నగరంలో క్యూ4 23, క్యూ424 మధ్య లక్ష చదరపు అడుగులకు పైగా ఉండే ఆఫీస్ స్పేస్ లావాదేవీలు 2.2 రెట్లు పెరగగా, జీసీసీ డిమాండ్ వార్షిక సగటు 6మిలియన్ల చదరపు అడుగులుగా ఉండి, ఆఫీస్ స్పేస్ అమ్మకాల్లో కీలకంగా మారింది.

**సిటీ మార్కెట్‌పై తొలి నివేదిక...**

సీఆర్ఈ మ్యాట్రిక్స్ సహకారంతో క్రెడాయ్ హైదరాబాద్ రియాల్టీ స్వరూపాన్ని ప్రతిబింబించేలా తొలిసారిగా సమగ్ర నివేదికను రూపొందించింది. గతేడాది చివరి త్రైమాసికంలో హైదరాబాద్ ఆఫీస్ స్పేస్, హౌజింగ్ మార్కెట్ తీరుతెన్నులతో సిటీ కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగం వాస్తవ రూపాన్ని ఆవిష్కరించింది. హైదరాబాద్ నగరాన్ని నార్త్ ఈస్ట్, నార్త్ వెస్ట్, సౌత్ వెస్ట్, సౌత్ ఈస్ట్ వంటి నాలుగు ప్రాంతాల్లో కేంద్రీకృతమైన రెసిడెన్షియల్, కమర్షియల్ సెగ్మెంట్ల అమ్మకాల తీరు, డిమాండ్ సప్లయ్ తీరును విశ్లేషించింది. గతంలో ఇతర రియల్ ఎస్టేట్ అనుబంధ సంస్థలు తయారు చేసిన నివేదికలను విడుదల చేసే క్రెడాయ్ హైదరాబాద్ తొలిసారిగా సొంతంగా సేకరించిన డేటా ఆధారంగా మార్కెట్‌ను పరిశీలన చేసింది.

**రూ. 1.13లక్షల కోట్ల విలువైన ఇండ్ల అమ్మకాలు...**

గడిచిన ఏడాది కాలంగా నగరంలో రెసిడెన్షియల్ అమ్మకాల్లో నెలకొని ఉన్న స్తబ్ధత నెలకొని ఉంది. అయితే ఏడాది చివరి మూడు నెలల నాటికి యథావిధిగా మార్కెట్ పుంజుకున్నట్లుగా వెల్లడైంది. ఒక్క మూడు నెలల కాల వ్యవధిలోనే ఏకంగా రూ. 30924 కోట్ల విలువైన 16,684 యూనిట్ల రెసిడెన్షియల్ అమ్మకాలు జరిగాయి. ఇదీ క్యూ3తో పోల్చితే రూ. 6556 కోట్లు అధికంగా నగరంలో క్రయవిక్రయాలు నమోదయ్యాయి. 2024 తొలి త్రైమాసికం నుంచి చివరి వరకు అమ్మకాలు క్రమానుగతంగా పెరగగా మొత్తంగా రూ. 1.13లక్షల కోట్ల ఇండ్ల అమ్మకాలు జరిగాయి. అయితే 2023తో పోల్చితే వార్షికంగా అమ్ముడుపోయిన మార్కెట్ విలువ రూ. 7వేల కోట్లు తక్కువే ఉన్నప్పటికీ... గడిచిన ఏడాది కాలంలో అమ్మకాలు పుంజుకోవడం సిటీ రియాల్టీకి కలిసి వచ్చే అంశమని, ఇకపై క్రమంగా సిటీ రియాల్టీలో అమ్మకాలు జరుగుతాయనే దానికి సంకేతమని నివేదిక ద్వారా తేలింది. రెసిడెన్షియల్ సెగ్మెంట్ మొత్తం అమ్మకాల్లో 64శాతం కేవలం నార్త్ వెస్ట్ ప్రాంతంలో జరిగాయి. ఇక ధరల విషయంలో సౌత్ వెస్ట్ అగ్రస్థానంలో నిలవగా, అత్యధికంగా ఈ ప్రాంతంలో సగటున చదరపు అడుగుకు రూ. 11277గా నమోదైంది. ఇది హైదరాబాద్ కేంద్రంగా ప్రీమియం నివాస స్థలాలకు ఉన్న బలమైన డిమాండ్‌ను వివరించింది.





**సిటీ మార్కెట్‌కు పుష్కళమైన అవకాశాలు...**

రెసిడెన్షియల్ అమ్మకాల పరంగా ఇప్పటికీ కొనుగోలుదారులు సిటీకి ప్రాధాన్యతనిస్తున్నారు. సగటున టికెట్ పరిమాణంలో 17శాతం మేర పెరిగింది. ఇక ఇన్వెంటరీ కూడా 14శాతం తగ్గింది. అయితే గడిచిన మూడేళ్లుగా హైదరాబాద్ కేంద్రంగా ప్రీమియం హౌజింగ్ సెగ్మెంట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉంది. ఇందులో హైదరాబాద్ వెస్ట్ కీలకంగా నిలిచింది. హైదరాబాద్ నగరం వేగవంతంగా అభివృద్ధి చెందడంతో రియల్ ఎస్టేట్ రంగంలో సుస్థిరమైన స్థానాన్ని సొంతం చేసుకుంటోంది. ఇక కమర్షియల్ స్పేస్ లావాదేవీల్లోనూ నగరానికి విశేషమైన ఆదరణ ఉంది. స్థూల వాణిజ్యపరమైన స్థలాల లావాదేవీల్లో రెండింతలు వృద్ధి ఉండగా... కో వర్కింగ్ స్పేస్ డిమాండ్ 26శాతం పెరిగింది. డిమాండ్‌కు తగినట్లుగా సప్లయ్ ఉండటం కూడా మార్కెట్ స్థిరత్వానికి నిదర్శనం. ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాలు, ఇండస్ట్రియల్ ఏకో ఫ్రెండ్లీ సౌలతులు, భారీగా స్థాయిలో పెట్టుబడులను ఆకర్షిస్తున్న ప్రభుత్వ విధానాలతో రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోవడానికి పుష్కళమైన అవకాశాలు ఉన్నాయి.

\- రాజశేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్ క్రెడాయ్ హైదరాబాద్



**ప్రీమియం హౌజింగ్‌కు డిమాండ్...**

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ హబ్‌గా తన స్థానాన్ని కొనసాగిస్తోంది. ముఖ్యంగా ప్రీమియం హౌజింగ్‌లో బలమైన డిమాండ్ స్థిరంగా వృద్ధి చెందుతోంది. నగరంలో విస్తరిస్తున్న మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు రియాల్టీని మరింత ఆకట్టుకుంటున్నాయి. గృహ కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు నగరంలో పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఆఫీస్ స్పేస్ మార్కెట్‌కు పెరుగుతున్న డిమాండ్ కారణంగా హైదరాబాద్ కేంద్రంగా విస్తరిస్తోంది. - జైదీప్ రెడ్డి, ఎలక్టెడ్ ప్రెసిడెంట్, క్రెడాయ్ హైదరాబాద్.



**ఆఫీస్ స్పేస్‌లో హైదరాబాద్ పవర్ హౌజ్...**

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ బలమైన పెట్టుబడిదారులను, గృహ కొనుగోలుదారులను ఆకర్షిస్తూనే ఉంది. 2024 త్రైమాసికంలో 16,644 యూనిట్లు అమ్ముడుపోయాయి. 11,081 యూనిట్ల కొత్త లాంచ్ లతో సిటీ రియాల్టీ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగానే ఉంది. ప్రీమియం హౌజింగ్ ప్రాజెక్టులకు డిమాండ్ కొనసాగుతోంది. హైదరాబాద్ వాణిజ్య రియల్ ఎస్టేట్ రంగం వేగంగా విస్తరిస్తోంది, మొత్తం గ్రేడ్ A ఆఫీస్ స్టాక్ 151.1 మిలియన్ చదరపు అడుగులకు చేరుకుంది. 82.9 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ నిర్మాణంలో ఉంది. కార్యాలయ స్థలాలకు పెరుగుతున్న డిమాండ్‌తో నగరం బలమైన లీజింగ్, ప్రపంచ సంస్థలను ఆకట్టుకుంటూ మరింత బలోపేతం అవుతుంది. స్థిరమైన ఆర్థిక కార్యకలాపాలు, మెరుగైన మౌలిక సదుపాయాలతో కమర్షియల్ ఆఫీస్ స్పేస్‌లో వృద్ధి కొనసాగుతూ హైదరాబాద్‌ను వ్యాపార, పెట్టుబడి శక్తి కేంద్రంగా నిలుస్తోంది.

\- జగన్నాథ్ రావు బండారి, సెక్రటరీ, క్రెడాయ్ హైదరాబాద్

**ఆఫీస్ స్పేస్‌లో వృద్ధి...**


దేశంలోని అన్ని ప్రధాన మెట్రో నగరాల కంటే హైదరాబాద్ ఆఫీస్ స్పేస్ అమ్మకాలు దూసుకుపోతుంది. పలు అంతర్జాతీయ సంస్థలు, ప్రముఖ ఐటీ, ఐటీయేతర దిగ్గజ కంపెనీలు సిటీ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించడంతో ఆఫీస్ స్పేస్ క్రయవిక్రయాలు, లీజింగ్ లావాదేవీలు జోరందుకున్నాయి. డిమాండ్‌కు తగినంత సప్లయ్ ఉండగా, లక్ష చదరపు అడుగులకు మించిన ఆఫీస్ స్పేస్ డిమాండ్ 2.2 రేట్లు పెరిగింది. ఇక గడిచిన నాలుగేళ్లతో పోల్చితే కో వర్కింగ్ స్పేస్ డిమాండ్ గతేడాదిలో 26శాతం వృద్ధి చెందింది. 2025 చివరి నాటికి నగరంలో ఏకంగా 17 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి రానుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంపై ఇప్పటికీ పెట్టుబడిదారులు విశ్వాసంతోనే ఉన్నారు. కోవర్కింగ్ డిమాండ్ పెరుగుదల, తగ్గుతున్న ఆఫీస్ ఖాళీ రేట్లు, బలమైన గృహ అమ్మకాల ఊపుతో ఈ నివేదికలు నగర భవిష్యత్తును రూపొందించే కీలక మార్కెట్ ధోరణులను హైలైట్ చేస్తాయి. మొత్తంగా ఐటీ కారిడార్ కేంద్రంగానే ఆఫీస్ స్పేస్ డిమాండ్ ఎక్కువగా ఉండగా, ఇందులో గచ్చిబౌలి 49శాత, హైటెక్ సిటీ కేంద్రంగా 41శాతంతో మొత్తం ఆఫీస్ స్పేస్ క్రయవిక్రయాలను ఆక్రమించాయి. నగరంలో 5.5లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో గూగుల్ ఎలిగాన్స్ ఇంపీరియా, 1.55లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మెట్ లైఫ్ సర్వీసెస్, హెచ్‌సీ గ్లోబల్ సర్వీసెస్ 1.09లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, 1.06లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సిగ్నా, 1.05లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో జెలిస్ హెల్త్ కేర్ వంటి సంస్థలు టాప్ మోస్ట్ ఆఫీస్ లావాదేవీలను నిర్వహించాయి.



## జాతీయ విద్యావిధానం మాకొద్దు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జాతీయ విద్యా విధానాన్ని తమ రాష్ట్రంలో అమలు చేసే ప్రసక్తే లేదని మరోసారి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు రూ.10 వేల కోట్లు మంజూరు చేసిన అంగీకరించేది లేదని తేల్చిచెప్పారు. ఎన్ఈపీ వల్ల హిందీ భాషను బలవంతంగా రద్దే ప్రయత్నమే కాక.. విద్యార్థుల భవిష్యత్తు, సామాజిక న్యాయవ్యవస్థపై ప్రభావం చూపించే అంశాలున్నాయని అన్నారు. అందుకే తాము ఎన్ఈపీని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. భారతీయ భాషల మధ్య అగ్గి రాజేయొద్దని ప్రధాని మోదీ హితబోధ చేసిన సందర్భంగా.. కడలూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. " మేము ఏ భాషను వ్యతిరేకించడం లేదు. హిందీ కోణంలో మాత్రమే కాదు. ఎన్ఈపీని వ్యతిరేకించేందుకు ఇంకా అనేక కారణాలున్నాయి. నీట్ లాగే ఆర్ట్స్, సైన్స్ కళాశాలల్లో ప్రవేశాల కోసం పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఇది విద్యార్థులను చదువులు నుంచి దూరం చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇప్పుడు వస్తున్న ఆర్థిక సహాయాన్ని కూడా అడ్డుకుంటుంది. ఎన్ఈపీని అమలు చేస్తే రాష్ట్రానికి రూ.2 వేల కోట్లు వస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. తమకు రూ.10 వేలు కోట్లు ఇచ్చినా దీన్ని నేను అంగీకరించను. తమళినాడును రెండు వేల ఏళ్లు వెనక్కి నెట్టే పనిని నేను చేయనని" స్టాలిన్ అన్నారు.





# ఎల్ఆర్ఎస్‌తో ఆ ప్లాట్లకు ఊరట

- విధివిధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- మార్చి 31లోపు దరఖాస్తు చేసుకుంటే 25శాతం రాయితీ

విశాలభారతి, హైదరాబాద్ :

జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ మొదలైంది. ఎల్ఆర్ఎస్ ఫేజులో 25శాతం రాయితీతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపింది. దీంతో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ లే అవుట్లు, ఓపెన్ ప్లాట్లకు మంచి రోజులు రానున్నాయి. అయితే మార్చి 31లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే 25శాతం రాయితీ ఇస్తుండగా... సంబంధి ప్రక్రియను ఆయా అధికారులు ముమ్మరం చేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా ఇటీవలే జారీ చేయడంతో రిజిస్ట్రేషన్లు ఊపందుకోనున్నాయి. 26 ఆగస్టు 2020కు ముందు లే అవుట్లలో ఇప్పటికే రూ. 1000 రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారితోపాటు, ఇప్పటివరకు లే అవుట్ రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకోలేని వారు కూడా అర్హులే కాగా, సమీప సబ్ రిజిస్ట్రార్ అధికారి వారి కార్యాలయంలో ఫీజును చెల్లించి ప్రక్రియను పూర్తి చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఆ ప్లాట్లకు సంబంధించిన వివరాలను సబ్ రిజిస్ట్రార్ సేకరించి ప్రాసెసింగ్ కోసం ఎల్ఆర్ఎస్ పోర్టల్‌కు పంపనున్నారు. రిజిస్ట్రేషన్ చేసే ముందు సంబంధిత లే అవుట్ లేదా అందులో ప్లాట్లు చెరువుల ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్‌తోపాటు నిషేధిత జాబితా, ఇతర ఎలాంటి వివాదంలో లేవని నీటిపారుదల శాఖ (ఇరిగేషన్ డిపార్ట్మెంట్), రెవెన్యూ, హెచ్ఎండీఏ ఎన్ఓసీల ఆధారంగా ప్రక్రియ మొదలు కానుంది.

2020 ఆగస్టు 26 కంటే ముందు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అభివృద్ధి చేసి అందులో 10 శాతం ప్లాట్లను విక్రయించిన లేఅవుట్లను మాత్రమే క్రమబద్ధీకరించనున్నారు. దీంతోపాటు లే అవుట్ పరిధిలో నిబంధనలకు అనుగుణంగా డ్రైనేజీ, కరెంటు స్తంభాలు, కంకర, బీటీ రోడ్లు లాంటి మౌలిక వసతులు ఉండే ప్లాట్లను మాత్రమే క్రమబద్ధీకరించే వీల ఉంది. మార్చి 31లోపు ఫీజు చెల్లించిన వారికి క్రమబద్ధీకరణ ఫీజు, ఓపెన్ స్పేస్ ఛార్జీల్లో 25 శాతం రాయితీ ఇవ్వనుండగా, ఇప్పటికే కొంత రుసుము చెల్లిస్తే రాయితీ మొత్తం పోను, మిగిలిన మొత్తాన్ని చెల్లించి ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవచ్చు. ఫాం ల్యాండ్స్ వెంచర్లకు కూడా ఎల్ఆర్ఎస్ వర్తించనుండగా... మాస్టర్ ప్లాన్‌లో జరిగినటువంటి తప్పులతో ఇప్పటివరకు రెగ్యులరైజ్ కానీ ప్లాట్లను సరిచేసుకునే వెసులుబాటు ఉండగా... సంబంధిత వివరాలతో అధికారులను సంప్రదించి ఎల్ఆర్ఎస్ స్కీంకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అయితే ఫీజుల వివరాలను నేరుగా దరఖాస్తుదారులకు మెసేజ్ రూపంలో చేరవేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లుగా తెలిసింది. సబ్ రిజిస్ట్రార్లకు కేవలం ఇప్పటి వరకు విధివిధానాలు మాత్రమే విడుదలు... ఫీజులపై తుది నిర్ణయం ప్రభుత్వం తీసుకోనుంది.

# అంగన్‌వాడీల్లో 14,236 ఉద్యోగాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ ప్రభుత్వం మరో భారీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సిద్ధం అవుతోంది. మహిళా శిశు సంక్షేమ శాఖలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఫైల్ పై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ రోజు సంతకం చేశారు. దీంతో 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టులు.. అంటే మొత్తంగా 14,236 ఉద్యోగాల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే ఇందుకు సంబంధించిన నోఫికేషన్లు జారీ కానున్నాయి. అయితే.. నోటిఫికేషన్లను జిల్లాల వారీగా కలెక్టర్లు జారీ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇంత పెద్ద మొత్తంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఉద్యోగాలను భర్తీ చేయడం ఇదే తొలిసారి అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేస్తే అంగన్వాడీ కేంద్రాలు మరింత పటిష్టంగా మహిళలు, చిన్నారులకు సేవలు అందిస్తాయన్న అభిప్రాయాన్ని ప్రభుత్వ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

**రాష్ట్రంలో మొత్తం 35 వేల అంగన్వాడీ కేంద్రాలు..**

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 140 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఆయా ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 35,700 అంగన్వాడీ కేంద్రాలు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మొత్తం 35,700 అంగన్వాడీ కేంద్రాల్లో 31,711 ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు కాగా.. మిగతా 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో ఒక టీచర్ తో పాటు ఒక హెల్పర్ ఉంటారు. మినీ అంగన్వాడీ కేంద్రంలో మాత్రం ఒక టీచర్ మాత్రమే ఉంటారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మినీ అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసింది. దీంతో అక్కడ హెల్పర్ పోస్టులను మంజూరు చేశారు.

# నేడు పాకిస్థాన్ vs ఇండియా మ్యాచ్

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

క్రికెట్ లో రెండు జట్లు ఎప్పటికీ ప్రత్యర్థులే. వాళ్ళిద్దరి మధ్యా మ్యాచ్ అంటే ఊర్రూతలే. ఎప్పుడు, ఎక్కడ ఆ రెండు దేశాలు తలపడినా...ప్రపంచం అంతా ఆసక్తిగా చూస్తుంది. ఎప్పుడో 70 ఏళ్ళ క్రితం మొదలైన రెండు దేశాల మధ్య తగువు...ఇప్పటికీ ఆటలో కనసాగుతూనే ఉంది. ఈ రెండు దేశాలు ఏంటో..ఎవరి మధ్య మ్యాచో ఇప్పటికే అర్థం అయి ఉంటుంది భారత్, పాకిస్తాన్...ఈ రెండింటి మధ్యా క్రికెట్ మ్యాచ్ అవుతోంది అంటే పెద్ద యుద్ధం జరుగుతోందనే లెక్క. ఏ టోర్నీ అయినా, సీరీస్ అయినా భారత్, పాకిస్తాన్ మ్యాచ్ అంటే చాలు నరాలు తెగే ఉత్కఠత ఉండాల్సిందే. ఇప్పుడు మళ్ళీ ఈ హైఓల్టేజ్ మ్యాచ్ కు రంగం సిద్ధమైంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఈరోజు భారత్, పాకిస్తాన్ లు తలపడుతున్నాయి. మధ్యాహ్నం 2.30 గంటలకు దుబాయ్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. చివరి సారిగా రెండు జట్లూ 2017లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్ లో తలపడ్డాయి. అప్పుడు భారత్ ఓడిపోగా..పాకిస్తాన్ ట్రోఫీని సొంతం చేసుకుంది. దాని తరువాత ఈ రెండు దేశాలు మళ్ళీ ఇప్పుడే తలపడుతున్నాయి. దీంతో ఈ మ్యాచ్ లో ఎవరు గెలుస్తారనేది ఉత్కంఠగా మారింది. పాకిస్తాన్ పై భారత్ గెలిచి...గత మ్యాచ్ కు ప్రతీకారం తీర్చుకుంటుందా లేదా అని భారత అభిమానలు తెగ ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ జట్లు ఐదు సార్లు తలపడ్డాయి. ఇందులో పాక్‌దే పైచేయి అని చెప్పొచ్చు. ఎందుకంటే మూడు సార్లు పాకిస్థాన్ నెగ్గగా.. రెండుసార్లు మాత్రమే భారత్ విజయం సాధించింది.

2017 ఫైనల్ మ్యాచ్ అయితే భారత్ కు పీడకలే. జూన్ 18న లండన్ లోని ఓవల్ మైదానంలో ఈ మ్యాచ్ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన పాక్ 339 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కు ఇచ్చింది. అయితే దీన్ని ఛేదించడంలో టీమ్ ఇండియా ఘోరంగా విఫలం అయింది.

# బీసీలకు సామాజిక న్యాయం
# కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ పటాన్ చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్
- ప్రజా భవన్ లో బీసీ నేతలతో ముఖ్యమంత్రి సమావేశం
- హాజరైన కాట శ్రీనివాస్ గౌడ్





పటాన్ చెరు,విశాలభారతి

బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీలకు సామాజిక న్యాయం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఆయన చెప్పారు. బీసీ కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ప్రజాభవన్‌లో బీసీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి బీసీ కులగణన విషయంలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు సరైన న్యాయం చేయాలని కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో ముందడుగు వేసిందన్నారు. వెనుకబడిన కులాలకు సరైన న్యాయం జరగాలనే లక్ష్యంతో కులగణన చేపట్టి దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నికల ముందే కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుకు కృషి చేస్తోందని తెలిపారు. కులగణనను పూర్తి చేసి బడుగు, బలహీనవర్గాల పక్షపాత ప్రభుత్వమని కాంగ్రెస్ నిరూపించిందని పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశంలో కుల గణన చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. బీసీలతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీల లెక్కలు..
# పక్కాగా చేశాం







తరువాయి భాగం

రేవంత్ రెడ్డి వివరించారు. భవిష్యత్‌లో ఎవరూ కోర్టుకు వెళ్లకుండా చూసేందుకే రెండో అవకాశం ఇచ్చామన్నారు. కులగణన సర్వేలో ఎక్కడ తప్పులు జరిగాయో నిరూపించాలని రేవంత్ సవాల్ విసిరారు. అసెంబ్లీలో పెట్టి చట్టబద్ధత కల్పించడంతో తన బాధ్యత నెరవేరుతుందని సీఎం వివరించారు. జనాభా దామాషా ప్రకారం ఏం కోరుకుంటున్నారో బీసీలే చెప్పాలని కోరారు.

**కేసీఆర్‌వి కాకి లెక్కలు..**

కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ నేతల సమావేశంలో కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ ఉప కులాలు అలా సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కులగణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయి. మన దాంట్లో ఉన్న కొందరు అతి తెలివితేటలు ప్రదర్శిస్తున్నారు. అక్కడ.. ఇక్కడో ఒకరిద్దరు.. ఎక్కడో ఒకచోట తప్పులు జరిగి ఉండొచ్చు. తప్పు జరిగితే.. సరిదిద్దుకుంటాం అని అంటున్నారు. మనం చేసిన లెక్క పక్కగా ఉంది.. ఎలాంటి తప్పు జరగలేదు.” అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**బీసీల సంఖ్య పెరిగింది..**

“బీసీ లెక్కలు రాత్రికి రాత్రే రాలేదు.. చాలా మంది కొట్లాడారు. ఎన్నో ఏండ్లుగా వస్తున్న డిమాండ్ మనం ముందుకు తీసుకు వెళ్తున్నాం. బీజేపీ తప్పుపడుతుంది. మనం అధికారికంగా చేసిన నివేదిక చూసి దేశం అంతా అమలు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారు. బీజేపీలో ఆధిపత్యం వహించే వారికి నష్టం జరుగుతుంది. అందుకే బీజేపీ కాంగ్రెస్ చేసిన సర్వేని అడ్డుకోవాలని చూస్తుంది. కేసీఆర్ లెక్క ప్రకారం 51 శాతం బీసీలు ఉన్నారు. మనం చేసిన సర్వేలో 56.33 శాతం ఉన్నారు. బీసీల లెక్క తగ్గిందా? పెరిగిందా..? కేసీఆర్ సర్వేలో ఓసీల శాతం 21.. నేను 17 శాతం ఇచ్చాను. మేము చేసిన సర్వేలో బీసీల సంఖ్య పెరిగింది. కేసీఆర్ తగ్గించి చూపించారు. కేసీఆర్ సర్వేలో మైనార్టీ ఎక్కడో చెప్పండి. మోడీ..70 మైనార్టీ కులాల బీసీలలో చేర్చిన అన్నారు” అని సీఎం రేవంత్ రెడ్డి పీఎం మోడీ వీడియోను ప్లే చేశారు. బండి సంజయ్.. కూడా బీసీలలో మైనార్టీలను కలిపారని అంటున్నారని, గుజరాత్‌లో.. మోడీ చేసిన పని ఏంటి? అని బండి సంజయ్‌ను రేంవత్ రెడ్డి ప్రశ్నించారు. “తప్పుడు మాటలు కాదు.. తప్పు ఎక్కడ జరిగిందో చెప్పండి? నేను క్రమశిక్షణ కలిగిన నాయకుడిని. నాకు నా నాయకుడు చెప్పినది చేశా. నాకు తెలుసు.. నాకు ఎన్ని ఒత్తిడిలు ఉన్నాయో.. ఎంత మంది ఎన్ని చెప్పినా నేను వినలేదు. రాహుల్ గాంధీ చెప్పిన మాట విన్న. నాయకుడు ఏం ఆదేశిస్తే అది చేశా. ఇప్పటికీ చేస్తున్నా.. ఏనాడైనా అదే నా విధానం. మన లెక్క నూటికి నూరు శాతం పక్కా. మోడీ తప్పకుండా లెక్క చేయాల్సిన పరిస్థితి వస్తది. రాహుల్ గాంధీ దేశం అంతా తిరగబోతున్నారు” అని సీఎం రేవంత్ వెల్లడించారు.

**కులాల వారీగా సమావేశాలు పెట్టండి..**

బలహీన వర్గాల నేతలు కులాల వారీగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాథ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు.




# విద్యార్థులు లక్ష్యసాధనకై కృషి చేయాలి

- ఎస్సై మహేంద్రనాథ్

**నూతనకల్, విశాలభారతి:** విద్యార్థులు లక్ష సాధనకై నిరంతరం కృషి చేయాలని ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు కరెస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఐ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుపై కావలసిన పునాదులను ఈ దశ నుండే అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడంలో నాగార్జున ఉన్నత పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని,భారతీయ సాంస్కృతిక, సాంప్రదాయాలతో పాటు నైతిక విలువలను తెలియజేస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో రాణిస్తున్న యాజమాన్యానికి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.విద్యార్థులు పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రవ్యాంకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,మొహమ్మద్ మథిన్, యశ్వంత్,రమేష్, సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి, నవ్య, మౌనిక, సునీత,యాస్మిన్, హేమలత,ప్రియాంక,పావని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని గుర్తించండి

- ప్రిన్సిపల్ సునీత



**తిరుమలగిరి, విశాలభారతి:** తెలంగాణ గురుకుల విద్యాలయంలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23 ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నారు. సూర్యాపేట జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులం నాగారం బాయ్స్ స్కూల్ పరీక్షా కేంద్రం పొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ సునీత తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన గురుకుల పాఠశాల ప్రస్తుతం తొండ తిరుమలగిరిలోని వశిష్ట స్కూల్ యందు మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులం ఉన్నదన్నారు. కావున విద్యార్థులు ఉదయం 10 గంటల లోపు పరీక్ష కేంద్రానికి రావలన్నారు. 11 గంటల తర్వాత విద్యార్థులను పరీక్ష హాల్లోకి అనుమతించరని ప్రిన్సిపాల్ సునీత తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు



**నర్సింహులపేట, విశాలభారతి:** మండలంలోని అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయనైనది. ట్రాక్టర్ ద్వారా ఇసుక తరలిస్తుండగా ఎర్రచక్రుతండాకు చెందిన జాటోతు శ్రీనుకు చెందిన ట్రాక్టర్ ను నర్సింహులపేటలో, కొమ్ములవంచ శివారు దుబ్బతండాకు చెందిన జాటోతు రాజుకు చెందిన ఇసుక ట్రాక్టర్ ను పడమటిగూడెం లో పట్టుకుని స్టేషన్ తరలించారు. ఈ ఇసుక ట్రాక్టర్లు ను స్వాధీన పరుచుకొని డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేయడం జరిగింది. గ్రామాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తే 100నంబరకు సమాచారం అందించాలని కోరారు.

# ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ చేయాలి

- డిఏలు, హెల్త్ కార్డ్స్, పిఆర్ సి లను వెంటనే ప్రకటించాలి.
- తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం కార్యవర్గ తీర్మానాలు
- రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు




**విశాలభారతి,ఓయూ:** ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియరెన్స్ , 4 డీఏ లు వెంటనే ప్రకటించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు కోరారు. శనివారం ఓయూలో ECE ఆడిటోరియంలో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ సమావేశాన్ని ప్రారంభించగా ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్రసంఘ కార్యవర్గం, తెలంగాణ 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, మరియు సచివాలయం, హైదరాబాద్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 106 శాఖల ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు. పలు ముఖ్యమైన విషయాలపై విస్తృత మైన చర్చ అనంతరం పలు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆర్థిక శాఖ (ఈకుబేర్)లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు (4) డి ఏలను (01012023, 01072023, 01 012024 & 01072024) వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వం మరియు ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇ.హెచ్.ఎస్) ను వెంటనే అమలు పరచాలి. డిపిసిని సెప్టెంబర్ మాసంలోనే అన్ని శాఖలలో నిర్వహించి ఉద్యోగులకు వెంటనే పదోన్నతి కల్పించాలని సూచించారు.పి.ఆర్.సి. రిపోర్ట్ ను వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు తెలంగాణ రెండవ పి.ఆర్.సి. ని వెంటనే అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న అద్దె వాహనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని,అద్దె వాహనాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ. 34 వేలను 2012లో నిర్ధారించిన విధంగా ఇప్పటికి చెల్లిస్తున్నారు. పెరిగిన డీజిల్ ధరలకు అనుగుణంగా కనీసం రూ.50 వేలకు పెంచాలని కోరారు. జి.ఓ.317 అమలులో నష్టపోయి ఉద్యోగులు చేసుకొన్న ఫిర్యాదులను, దరఖాస్తులను పరిశీలించి క్యాబినెట్ కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం ఉద్యోగ సంఘ ప్రతినిధులతో చర్చించి ఉద్యోగులకు న్యాయం చేయాలని తీర్మానించనైనది. ప్రస్తుతం 1వ పి.ఆర్.సి. ని అమలుకు నోచుకోని ఉద్యోగులకు మరో (6) నెలలు చివరి అవకాశం కల్పిస్తూ జిల్లాస్థాయి హెచ్.ఓ.డి.లకు అధికారాలు ఇస్తూ గడువు పెంచాలని వారు కోరారు.పదవీ విరమణ పొందిన అధికారుల సర్వీసు పొడిగింపు ఎట్టి పరిస్థితిలో చేయరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయనైనది.ఈ సమావేశంలో తీర్మానించిన తీర్మానాల వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి మంత్రివర్గ ఉప సంఘానికి మరియు త్రిసభ్య కమిటీకి (ఉద్యోగుల సమస్యలపై వేసిన) కలిసి అంద చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు బి.శ్యామ్, కోశాధికారి ఎం. ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ.జగన్మోహన్ రావు, బి. సహదేవ్, ఎం. రామకృష్ణ గౌడ్,ఎస్.నరహరి రావు, ప్రొ.మల్లేశం, మహిళా ప్రతినిధి దీపారెడ్డి సెక్రటరీస్ ఏ.పరమేశ్వర్ రెడ్డి, శిరీష,కె. శ్రీనివాస్ రెడ్డి, డా.టి.హరికృష్ణ,పి శ్రీధర్, సుజాత, ఆర్గనైజింగ్ సెక్రేటరీస్ కె. కిరణ్ కుమార్, వి. సురేశ్, పబ్లిసిటీ సెక్రేటరీస్ అస్నాల శ్రీనివాస్, రఘురాం టి. లక్ష్మణ్ గౌడ్, 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు డిపార్ట్మెంట్స్ ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు, మహిళా విభాగాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# 60 కోట్ల మంది పుణ్యస్నానాలు

- మహా కుంభమేళా రికార్డు
- మరో నాలుగు రోజులే అవకాశం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. నిత్యం లక్షలాది మంది భక్తులు అక్కడికి పోటెత్తుతున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక విషయాలు వెల్లడించారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య త్రివేణి సంగమంలో 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా శక్తిని ప్రపంచమంతా కీర్తిస్తోందని కొనియాడారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేని వాళ్లు కుంభమేళాపై బురద జల్లేందుకు యత్నిస్తున్నారంటూ విమర్శలు చేశారు. వాస్తవానికి మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ముందు అనుకున్నామని.. కానీ అంతకన్నా ముందే తమ అంచనాలకు మించి భక్తులు కుంభమేళాకు వచ్చారని పేర్కొన్నారు. 144 ఏళ్లకు ఒకసారి నిర్వహించే ఈ మహాకుంభమేళా జనవరి 13న మొదలైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 26 వరకు ఇది కొనసాగనుంది. తొలుత 40 నుంచి 45 కోట్ల మంది ఇక్కడికి రావొచ్చని అధికారులు అంచనా వేశారు. కానీ కుంభమేళా క్రేజ్ ప్రపంచం నలు మూలలకు వెళ్లిపోయింది. దీంతో నిత్యం దాదాపు కోటిన్నర మంది ఇక్కడికి వస్తున్నారు. అయితే జనవరి 29న మౌని అమవాస్యం సందర్భంగా ఏకంగా 8 కోట్ల మంది వచ్చినట్లు యూపీ ప్రభుత్వం చెప్పింది. ఈ కార్యక్రమం మరో నాలుగు రోజుల్లో ముగియనుంది. దీంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ఇటీవల ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. కానీ దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.



# తెలంగాణ ప్రజలను కేసీఆర్ మోసం చేశారు

- రేఖ బోయలపల్లి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు



**జాజిరెడ్డిగూడెం, విశాలభారతి:** బిఆర్ ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి బిఆర్ ఎస్ భవన్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మతి భ్రమించినట్లుగా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు రేఖ బోయినపల్లి శనివారం అన్నారు .ఈ సందర్భంగా శనివారం రేఖా మాట్లాడుతూ బిఆర్ఎస్ తెలంగాణ ప్రజలకు కాపలా కుక్కలాగా ఉంటదని, అని అంటుంటే నాకైతే కెసిఆర్ గత డైలాగ్ గుర్తొస్తున్నాదన్నారు. ఆయన కూడా తెలంగాణకి కాపలా కుక్కలాగా ఉంటానని నమ్మించి మోసం చేసి తొమ్మిది సంవత్సరాలు అధికారం అనుభవించి విభజన హామీలు గాలికి వదిలేసి నీటి సమస్యను పరిష్కరించకుండా లక్షల కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు.మాయమాటలు చెప్పిన మీ ప్రభుత్వమే 9 సంవత్సరాలు అధికారం చలాయించిందన్నారు. మమ్మల్ని ప్రజలు అభీష్టంతో అధికారం ఇచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరిచారన్నారు. కచ్చితంగా ఇంకో 20 ఏళ్ళు అధికారంలో మేమే ఉంటామన్నారు.9 సంవత్సరాలు సూర్యాపేట జిల్లాలో ఇసుక మాఫియా నడిపి ఇప్పుడు ఏమి తెలియనట్లు మాట్లాడు తున్నడాన్ని అన్నారు.కృష్ణ జలాల లాంటి పెద్ద పెద్ద మాటలెందుకులే గాని,కాళేశ్వరం కట్టి కూలిపోయిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉందని అన్నారు. కృష్ణ జలాల్లో 299 టీఎంసీ లు చాలు అని మీ నాయకుడు కెసిఆర్ అంటే మీరేమో 350 టీఎంసీ లు తేవాలి అంటున్నారని తెలిపారు. జగన్ ఉన్నప్పుడు కెసిఆర్ నోరుమూసుకుని ఉన్నారని, పోతిరెడ్డిపాడు నుండి నీళ్లు తరలిస్తుంటే కెసిఆర్ సైలెంట్ గా ఎందుకు ఉన్నారో సమాధానం చెప్పాలన్నారు. ప్రగతి భవన్ లో జగన్ కి పంచాభక్షా పరమాన్నం పెట్టి తెలంగాణ నీటిని ఆంధ్రప్రదేశ్ కి ఇచ్చింది వాస్తవం కదా జగదీశ్ రెడ్డి అని ప్రశ్నించారు. పాలమూరు జిల్లా ప్రాజెక్టుల పక్కనపెట్టి కమిషన్ కోసం కాళేశ్వరం కట్టారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఏపీతో మనకి ఇప్పుడు నీళ్ల పంచాయతీ ఉండేది కాదని తెలిపారు. నీళ్లు నిధులు నియామకాలు అని తెలంగాణ సాధించాక నీళ్లు రాయలసీమ కి తరలించి నియామకాలు నిధులు మీ కుటుంబ సభ్యులు పంచుకొని ఏడు లక్షల కోట్ల అప్పు చేశారని ,అసలు బీఆర్ఎస్ అంటేనే కమిషన్ల కు కేర్ ఆఫ్ అడ్రస్ అని జనం కోడై కూస్తుందన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేరుమల్ల సతీష్ సవాల్



**పాలకీడు విశాలభారతి:** మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పేరుమల్ల సతీష్ సవాల్ విసిరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుబంధు కింద కెసిఆర్ 10,000 ఏ గ్రామంలో అయితే రైతుల అకౌంట్లో వేసినారో,ఆ గ్రామాలలో మా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తారని, రైతుబంధు పథకం కింద 10,000 ఏ గ్రామాలల్లో అయితే వేయ్యలేదు ఆ గ్రామాలలో మా బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పోటీ చేయరు అని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఎన్నికల మేనిఫెస్టోలో రైతు భరోసా కింద 15 వేల రూపాయలు రైతుల అకౌంట్లో వేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు కూడా రైతు భరోసా కింద 15,000 ఏ గ్రామాలలో అయితే వేశారో ఆ గ్రామాలలో మాత్రం పోటీ చేయాలని, రైతు భరోసా డబ్బులు వేయ్యని గ్రామాలలో సర్పంచ్ కి పోటీ చేయకుండా ఉండాలని సవాల్ విసిరారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ డే

**నేరేడుచర్ల, విశాలభారతి:** మండలంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థులకు తల్లిదండ్రులకు శనివారం రోజున ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యా సంవత్సరంలో విద్యతోపాటు,శారీరకంగా ఆటలు,మానసిక వికాసానికి దోహదపడతాయని తెలియజేశారు. నిత్యజీవితంలో శారీరక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య డీజియం సుధాకర్, కోఆర్డినేటర్ నాగేశ్వరరావు,ఆర్ఐ సుజిత,డీన్ విజయ్ కృష్ణ, ప్రీ ప్రైమరీ ఇంఛార్జ్ శైలజ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# నాయిని సౌజన్యంతో చామల ఔదార్యం

**నర్సింహులపేట, విశాలభారతి:** మండల కేంద్రానికి చెందిన నాయిని లక్ష్మారెడ్డి సౌజన్యంతో కీర్తి శేషులు జమ్ముల శ్రీనివాస్ రెడ్డి మనవడు చామల సృజన,రాంరెడ్డి కుమారులు చామల వీరేశ్ రెడ్డి, నేటి యువతకు విద్యావంతులకు స్ఫూర్తిగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఎంత ధనం ఉన్నా దానం చేసే దయాగుణం ఉండాలి. నాకు నేనే పక్కనోని బాధ మనకెందుకు అనుకునే రోజుల్లో పుట్టి పెరిగిన ఊరుకు ఏదైనా సహాయం చేయాలని సంకల్పంతో ఔదార్యం చూపారు.శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేయు భక్తుల అవసరాల మేరకు వరాలు ప్రకటించారు.శనివారం స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు నందనా ఆచార్యులు, రాంబాబు ఆచార్యులు వారిని కండువాలతో సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ సొంత గ్రామానికి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో స్వామి వారికి నైవేద్యం రోజూ పైకి తీసుకువెళ్లడం కష్టంగా ఉందని అర్చకులు తెలపడంతో పైననే ఒక వంటశాల, దేవాలయ ఆవరణలో భక్తులకు మూత్రశాలలు,స్నానపు గదుల నిర్మాణానికి సహకారం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు కూడా విద్యార్థులకు అవసరమయ్యే ప్రొజెక్టర్లు,స్టేజి షెడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జమ్ముల నారాయణ రెడ్డి, స్థానిక గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
23.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**ఉప్పల్ ,విశాలభారతి:**

ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ఉప్పల్ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాధి మరియు ముభారాక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతా పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు,కార్యాలయ సిబ్బంది , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్యలు రాకుండా చూడండి

- అధికారులకు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సూచన

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీలో గత కొద్దికాలంగా మంచినీటి సరఫరాలో ప్రెషర్ తో రావడంతో నీరు చాలక కాలనీ వాసులు అవస్థలు పడుతున్నారని సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత జలమండలి అధికారులతో కలిసి మంచినీటి సరఫరా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్నది ఎండాకాలం గనుక డివిజన్ వాసులకు ఎలాంటి మంచినీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు.ఈ పరిశీలనలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్ , జలమండలి సూపెర్వైసోర్ గోపాలా కృష్ణ , లైన్ మాన్ నరేష్ మరియు కాలనీవాసులు చిన్న , సూర్యనారాయణ , జనార్దన్ రెడ్డి , నారాయణ రావు , కిషన్ , రామ్ రెడ్డి , మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలోని వెండి వస్తువుల అపహరణ

- పరారీలో ఉన్న దుండగులు
- ఆలయంలో వెండి వస్తువులను- దొంగలించిన వ్యక్తులపై కేసు నమోదు




**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**

అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధి పిగ్లీ పూర్ గ్రామంలో ఉన్నటువంటి శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో వెండి వస్తువు వస్తువులను దొంగలించిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ.చోరీ వివరాల్లోకి వెళితే అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధి పిగ్లీ పూర్ గ్రామంలో ఉన్నటువంటి శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ పూజారి అయిన శ్రీ రంగం శ్రీనివాస్ ప్రతి మంగళవారం మరియు శనివారం ఆలయంలో పూజలు చేస్తుంటారు. ఫిబ్రవరి 18న ఉదయం పూజలు ముగించుకొని ఆలయానికి తాళం వేసి అతను ఇంటికి వెళ్లడం జరిగిందని శనివారం ఉదయం 7.30 గంటలకు ఆలయానికి వచ్చి చూడగా ఆలయం గర్భ గుడి తాళం విరగ్గొట్టి, తలుపులు దగ్గరగా మూసి ఉండటం చూసి వెంటనే లోపలికి వెళ్ళి చూడగా లోపల స్వామి వారి యొక్క వెండి వస్తువులు కనిపించకపోవడంతో ఎవరో స్వామివారి ఆభరణాలను దొంగలించడం జరిగిందని ఆలయ పూజారి పిర్యాది మేరకు అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టినట్లు అబ్దుల్లాపూర్ మెట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అంజి రెడ్డి తెలిపారు.



# ఉత్సవ కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం 51వ వార్షిక మహాశివ రాత్రి మహోత్సవం ఈనెల 25 మంగళవారం నుండి 26 బుధవారం వరకు జరుగనుండగా ,ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ మహాశివరాత్రి ఉత్సవాలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి వారిచే ఉత్సవ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఉప్పల కృష్ణ గుప్తా కుసుమ, అశోక్ కుమార్ గుప్తా పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి.

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో
రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వివరాల్లోకి వెళ్తే శనివారం రోజున సాయంత్రం సమయంలో హయత్ నగర్ కి చెందిన వేముల సద్గుణ శేఖర్ అను వ్యక్తి తన బైక్ పైన పోల్కంపల్లి నుండి హయత్ నగర్ కి వెళ్తుండగా మార్గ మధ్యలో సంఘి నగర్ దగ్గరికి వచ్చే సరికి బైక్ అదుపు తప్పి కింద పడిపోగా తలకి గాయాలయ్యి యువకుడు అక్కడికక్కడే చనిపోవటం జరిగింది.ఈ విషయంలో మృతుని సోదరుడు నాగేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు

# ముమ్మరంగా మల్క కొమరయ్య ప్రచారం

**పెద్దపల్లి,విశాలభారతి:**

ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గరపడడంతో కరీంనగర్ మెదక్ నిజమాబాద్ ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ కాలేజీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొంత జిల్లాలో ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. చిన్నప్పుడు ఈ ప్రాంతంలోనే చదవుకున్నట్లు తెలిపారు. చిన్నప్పుడు చదువు చెప్పిన టీచర్ల వల్లే ఇవాళ గొప్ప స్థాయిలో ఉన్నట్లు చెప్పారు. టీచర్ల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని.. తనన ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. గతంలో ఎమ్మెల్సీలుగా గెలిచినవారంతా టీచర్ల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. సిద్ధాంతాలు కలిగిన బీజేపీ నుంచి పోటీ చేస్తున్న తాను పార్టీలు, జెండాలు మార్చే ప్రసక్తే లేదన్నారు. టీచర్లకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాడతానని హామీ ఇచ్చారు. అనంతరం తపస్(టీపీయూఎస్) జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య పెద్దపల్లి జిల్లాకు చెందిన వ్యక్తి కావడం సంతోషంగా ఉందన్నారు. తన మూలాలు మర్చిపోకుండా పుట్టిన గడ్డ కోసం ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. గత 40ఏళ్లుగా విద్యారంగంలో ఉన్న కొమరయ్యకు టీచర్ల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని.. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన్ని గెలిపించాలని కోరారు.










# పరిశోధన నైపుణ్యాలపై ఉచిత శిక్షణా ముగింపు..

**విశాలభారతి, ఓయూ:**

హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (HCDC), ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 నుండి 21 వరకు, ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిశోధన నైపుణ్యాలు (OURS) - "పరిశోధనా పద్ధతులపై ఉచిత ఏడు రోజుల శిక్షణా కార్యక్రమం" ముగిసింది. CFRD భవనంలోని HCDC కార్యాలయంలోని ఈక్లాస్‌రూమ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో డీన్, వాణిజ్య విభాగం డీన్ ప్రొ. కృష్ణ చైతన్య, ఓయూ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. డా. ఆర్. రోహిణి, అసిస్టెంట్ ప్రొఫెసర్, కెమిస్ట్రీ, విద్యా జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డా.ఆర్.రోహిణి వక్తగా పాల్గొన్నారు. ఓయూ HCDC డైరెక్టర్ ప్రొ. సి.వి. రంజని, కోఆర్డినేటర్ డా. పి. మురళీధర్ రెడ్డి, పరిశోధకులు, పాఠశాలలు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్ పరిశోధకులను నైపుణ్యాలతో సమృద్ధిగా తీర్చిదిద్దడం, వారి పరిశోధనను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన సామర్థ్యాలను అందించడం, మరియు వారి పరిశోధనలను నాణ్యత గల ప్రాసిద్ధి సాధించగలిగే రీతిలో వ్యాసాలు, పత్రాలు, పుస్తక రూపంలో ప్రచురించేందుకు ప్రోత్సహించడం వర్క్ షాప్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఏడు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో పరిశోధనకు పరిచయం, పరిశోధన, ప్రతిపాదనలు, థీసిస్ రచన, సాహిత్య సమీక్ష నైపుణ్యాలు, వన్ నేషన్ - వన్ సబ్‌స్క్రిప్షన్ (ఈవనరులు), గణాంక విశ్లేషణ పద్ధతులు, రీసెర్చ్ ఐడి సృష్టి , సైటేషన్ సూచిక ప్రాముఖ్యత, పరిశోధనలో ఎఐ పరికరాల ఉపయోగం, మౌలికత మరియు వ్యాసాలలో నైతిక ప్రమాణాలు,యూజీసీ కేర్, స్కోపస్ జర్నల్స్ గుర్తింపు, పరిశోధన ప్రచురణా వేదికల అవలోకనం వంటి అంశాలపై నిపుణులు ప్రసంగించారు.పరిశోధకులు ఈ కార్యక్రమంపై ప్రోత్సాహకరమైన అభిప్రాయాలను వెలి పుచ్చారు. అనంతరం సర్టిఫికేట్లు పంపిణీ చేసి, ధన్యవాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.



# అవంతి కళాశాల ఆధ్వర్యంలో సమన్వై హెచ్ఆర్ కాంక్లేవ్ కార్యక్రమం నిర్వహణ

- ముఖ్య అతిథిగా ఐఐటి భువనేశ్వరి మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజ్ కుమార్
- ఇంజనీరింగ్ పూర్తి చేసి జీవితంలో స్థిరపడేందుకు మంచి ఉద్యోగం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తార కన్వెన్షన్ హాల్లో శనివారం నాడు అవంతి గ్రూప్ విద్యా సంస్థ నాలుగు కళాశాలకు చెందిన విద్యార్థులతో సమన్వై హెచ్ ఆర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐటి భువనేశ్వరి మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజ్ కుమార్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఎలాంటి అవకాశాలు ఉంటాయో వాటికోసం విద్యార్థులు ఎలాంటి శిక్షణ తీసుకొని ముందుకు వెళ్లాలి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇంజనీరింగ్ పూర్తి చేసి జీవితంలో స్థిరపడేందుకు మంచి ఉద్యోగం అవసరమని,ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు కనీస అవగాహన లేకపోవడంతో మంచిఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోలేకపోతున్నారని అందుకు కావలసిన అన్ని అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఇంకుబేషన్ సెంటర్ సలహాదారులు ప్రొఫెసర్ హరినారాయణ, టిసిఎస్ హెచ్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్,సూరగ్రూప్ సెయింట్ ఇస్పోటెక్ సీనియర్ మేనేజర్ శ్రీమతి సోనియా శ్రీకాంత్, ఇన్ఫోసిస్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, విప్రో సంస్థ గ్లోబల్ కాంపిటెన్సీ హెడ్ జి పవన్,వర్క్ స్టాఫ్ డైరెక్టర్ ప్రతాప్, టెక్ మహేంద్ర ట్రైనింగ్ అధిపతి శ్రీ సిద్ధిక్ అహ్మద్, బయోలాజికల్ ఈ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, అవంతి గ్రూపు కళాశాలల డైరెక్టర్ డాక్టర్ జయప్రద, అవంతి నాలుగు కళాశాల ప్రిన్సిపాల్,అవంతి గ్రూప్ క్యాంపస్ ఇంచార్జి బోసు బాబు, అవంతి గ్రూప్ కళాశాల పిఆర్ఓ శ్రీనివాస్,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటలోని ప్రతి ఇంట్లో ఆరిఫ్ పనితనం కనిపిస్తుంది

- లాభాపేక్ష లేకుండా సమాజ సేవ చేసే వ్యక్తి ఆరిఫ్.
- ఆరిఫ్ స్టీల్ ఇండస్ట్రీని ప్రారంభించిన
- ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి.
- పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి.

**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రతి ఇంట్లో స్టీల్ రైలింగ్ డిజైనింగ్ లో ఆరిఫ్ పనితనం కనిపిస్తుందని ఎఐసి సి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డిలు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆరిఫ్ మెటల్ అండ్ స్టీల్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ ఇండస్ట్రీని ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం బజార్ కు చెందిన ఆరిఫ్ జీవితంలో ఎంతో కష్టపడి ఈ స్థాయికి రావడంతో పాటు తనతో మరో వంద మందికి పని కల్పించనందుకు వారిని అభినందించారు. నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా 40 ఏళ్ల అనుభవంతో ఆరిఫ్ పనితీరు ఉంటుందని అన్నారు. తనకు వచ్చిన లాభంలో సగం పేద ప్రజల సేవకు వినియోగించడంలో ముందు భాగంలో ఉండడం హర్షనీయమన్నారు. మహానగరాలకు దీటుగా నివాసాలలో ఏర్పాటు చేసుకునే మెటల్, స్టీల్ ఫ్యాబ్రికేషన్ కు సంబంధించి అధునాతన డిజైన్లతో నూతన ఇండస్ట్రీని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని పట్టణ ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోలగాని బాలు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, ఆరిఫ్ స్టీల్ ఇండస్ట్రియల్ నిర్వాహకులు ఆరిపోద్దిన్, ఆర్గనైజర్ షేక్ అహ్మద్ అలీ, మీరా భాష, కమురుద్దీన్, దండ వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ ఎస్సై అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



**ఆమనగల్లు,విశాలభారతి :**

ఆమనగల్లు పట్టణంలో నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను శనివారం ఆర్ అండ్ బీ అధికారులు ప్రారంభించారు. ఆమనగల్లు నుంచి షాద్నగర్ వరకు నిర్మిస్తున్న డబుల్ బీటీ రోడ్డు నిర్మాణంలో భాగంగా పట్టణంలోని సందబావి నుంచి రాజీవ్ చౌక్ వరకు నిలిచిపోయిన విస్తరణ పనులను చేపట్టారు.దీంతో మాడుగుల మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తొలుగుతాయని పేర్కొన్నారు.

# గొప్ప సంఘాలు పనిచేస్తే టీచర్లకు ఎందుకీ సమస్యలు?

- ఏండ్ల తరబడి ఉపాధ్యాయులను ఇబ్బందులు వెంటాడుతూనే ఉన్నాయ్
- బీసీ బిడ్డగా నన్ను ఆదరించండి.. పనిచేయడంలో ముందుంటా
- బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య



**సిద్దిపేట, విశాలభారతి:**

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య బిజెపి సిద్దిపేట జిల్లా శాఖ నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్క కొమరయ్య మాట్లాడుతూ.. బిజెపి అభ్యర్థిగా ఒక బీసీ బిడ్డగా ఈసారి ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ఖచ్చితంగా టీచర్ల సమస్యల పరిష్కారానికి ముందుంటానని హామీనిచ్చారు. గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు ఎవరు కూడా టీచర్ల సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వానికి తొత్తులుగా మారారని మల్క కొమరయ్య ఆరోపించారు. డబ్బులు పెట్టి సీట్లు కొనుక్కునే అభ్యర్థులు కూడా నన్ను విమర్శిస్తారా? గత 40 ఏళ్లుగా విద్యావ్యవస్థలో నేనున్నా. టీచర్ల సమస్యలు అన్నీ తెలుసు. మీలాగా గెలిచిన తర్వాత సొంత ప్రయోజనాల కోసం టీచర్ల సమస్యలను గాలికి వదిలేయను. గెలిచిన తర్వాత కచ్చితంగా టీచర్లకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్క సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని చెప్పారు. గొప్ప గొప్ప టీచర్ల సంఘాలు మావే అని చెప్పుకునేవారు టీచర్ల సమస్యలను పరిష్కరించి ఉంటే ఇంకా సమస్యలు ఎందుకున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికీ టీచర్లు సమస్యలతో పోరాడుతూనే, ఇన్ని సమస్యల మధ్యల పిల్లలకు పాఠాలు ఎలా చెప్తారని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు ఇవన్నీ గ్రహించి నన్ను గెలిపిస్తే గతంలో మాదిరిగా కాకుండా కచ్చితంగా సమస్యలు పరిష్కారానికి మీ వెంటే ఉంటానని మీకు హామీ ఇస్తున్నారని తెలిపారు.

**మంచి మనసున్న వ్యక్తి మల్క కొమరయ్య**

**సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్**

ఒక బీసీ బిడ్డగా నాకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు కేంద్ర రాష్ట్ర బిజెపి అధినాయకత్వాలకు కృతజ్ఞతలు. ప్రస్తుతం బీసీవాదం నడుస్తున్న నేపథ్యంలో ఒక మృదుస్వభావి మంచి మనసున్న వ్యక్తి మన మల్క కొమరన్న. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ అవకాశం ఇవ్వడం చాలా గొప్ప విషయస్త్ర. కచ్చితంగా బీసీ ఉపాధ్యాయులందరూ మల్క కొమరయ్యకు మద్దతు చేస్తారని ఆశిస్తున్నాం. బీసీలే కాకుండా సంఘాలు కులాలకు అతీతంగా బిజెపి అభ్యర్థికి మద్దతు ఇస్తారని కోరుతున్నాం. ఎందుకంటే గతంలో టీచర్ల సమస్యలకు బిజెపి ముందుండి కొట్లాడిరదని, అందుకే టీచర్లు అందరూ ఈసారి బిజెపి అభ్యర్థులను ఆశీర్వదిస్తారని బైరి శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**కొమరయ్యకు విహెచ్‌పీ మద్దతు**

బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి మల్క కొమరయ్యకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. తాజాగా విశ్వహిందూ పరిషత్ తమ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా విహెచ్ పి అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ మాట్లాడుతూ.. జాతీయ భావాలున్న వ్యక్తి కాబట్టే మల్క కొమరయ్యకు మద్దతు తెలిపామన్నారు. బుజ్జగింపు, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ఈసారి ఉపాధ్యాయులు జాతీయ భావాలు కలిగిన జాతీయ పార్టీ అభ్యర్థిగా మల్క కొమరయ్యకి తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొమరయ్య గెలుపు తెలంగాణలో కొత్త చరిత్ర సృష్టించాలని, ఈ గెలుపు రానున్న తెలంగాణ రాజకీయాల్లో ఒక గొప్ప మార్పును తీసుకువస్తుందని అన్నారు.



## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

**సూర్యాపేట,విశాలభారతి:**

ఈ నెల 27వ తేదీన జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్రాజ్ యాదవ్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు. శనివారం సూర్యాపేటకు వచ్చిన బీసీ సంఘాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కు బీసీ ఉద్యమ నేత వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలను తీర్చే బాధ్యత నాదన్నారు. గురుకులాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, వారికి నెల నెల జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, వారికి నెల నెలా జీతాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. బీసీ ఉద్యమ నేత వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీ సంఘాలు బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్రాజ్ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. భవిష్యత్తులో బీసీలు రాజ్యాధికారం రావాలంటే బీసీలు చైతన్యమై ఏకమవ్వాలన్నారు. శాసన మండలిలో బీసీ గొంతు వినపడాలంటే బీసీలకు ఓటు వేసి చట్టసభలకు పంపాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు తూము వెంకన్న, బయ్య మల్లికార్జున్, మన్నెం యాదగిరి, మాచనపల్లి లింగయ్య. వజ్జె వీరయ్య, బడుగుల శ్రీనివాసయాదవ్. మన్నెం మురళి, లింగస్వామి, నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కాలేజీలో మాదకద్రవ్యాల నిర్మూలన చేయాలి

- ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ చామల మల్లారెడ్డి

**నకిరేకల్ ,విశాలభారతి:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నకిరేకల్ లో "విక్టిమ్స్ అఫ్ డ్రగ్ అబ్యూస్ అండ్ ది ఏరాడికేషన్ "ప్రోగ్రాం (మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమం) మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నకిరేకల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల్ లీగల్ సర్వీస్ చైర్మన్ కుమారి మంజుల సూర్యవార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ చామల మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుంచి క్రమశిక్షణతో చదివి ఎలాంటి దుష్ప్రభావాలకు లోను కాకుండా సమాజంలో మంచి పేరు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మండల్ సీనియర్ సివిల్ సర్వీస్ చైర్మన్ కుమారి మంజుల సూర్యవార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఎలాంటి వ్యసనాలకు, దురలవాట్లకు లోను కాకుండా ముఖ్యంగా గంజాయి, గుట్కా, సిగరెట్లు, మద్యానికి లోను కాకుండా క్రమశిక్షణతో చదివి మంచి పేరు తెచ్చుకోవాలని ఆరోగ్యానికి హాని కలిగించే ఏ దురలవాట్ల జోలికి పోవద్దని తెలియజేశారు,ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ఎక్కడైనా గంజాయి గాని మాదకద్రవ్యాలు గాని విక్రయించినట్లయితే ఆ సమాచారాన్ని వెంటనే 100 నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శంబయ,అడ్వకేట్స్ బి. ప్రకాష్ రావు, వి. వెంకన్న, పి. పాపయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు మద్దెల శ్రీనివాస్ అధ్యాపక, అధ్యాపకేతరులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. యాదగిరి మరియు మరియుఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## డ్రగ్స్ మత్తు పానీయాలపై ఉక్కుపాదం మోపుదాం

- యువత విద్యార్థులు చెడు అలవాట్ల పట్ల దూరంగా ఉండాలి
- యువత విద్యార్థులకు ఇబ్రహీంపట్నం MLA మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన "డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ" కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు,డ్రగ్స్ మత్తు పానీయాల వాడకంపై కఠిన మైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ కి పూర్తి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు,డ్రగ్స్ బారిన పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు,ఒకసారి జీవితం ఆగమైతే తిరిగి రాదన్నారు,గత ప్రభుత్వం నిర్వాకం వల్ల డ్రగ్స్ గ్రామాల్లోకి పాకిందని.. గత ప్రభుత్వ పెద్దలు మరి ప్రోత్సహించారని గుర్తు చేశారు,గ్రామాల్లో యువత విద్యార్థులు ఇలాంటి మాదక ద్రవ్యాలపై వ్యతిరేకంగా చేపట్టాలని సమాజంలో ఇలాంటి అలవాట్లపై పూర్తిగా నిషేధం విధించాలని తెలిపారు, ఈ సందర్భంగా విద్యార్థులు యువకులు నాయకులు కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు చామ కృష్ణారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల చారి,మాజీ ఎంపీపీ రేఖ మహేందర్ గౌడ్,పెద్ద అంబర్పేట్ మాజీ కౌన్సిలర్లు పసుల రాజేందర్ ముదిరాజ్,విద్యా విజయేందర్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్, దోమలపల్లి అంజయ్య, మొత్తుడి సుధాకర్ రెడ్డి, కళ్లెం ప్రభాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జగదీష్ రెడ్డి నిన్ను తరిమేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

- చంద్రబాబును తెలంగాణ నుంచి తరిమేస్థాననడం సభ్యత కాదు.
- పేటలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసిన టీడీపీ నాయకులు.

**సూర్యాపేట,విశాలభారతి:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలంగాణ నుంచి తరిమేస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని, తీవ్రంగా ఖండిస్తున్నామని సూర్యాపేట నియోజకవర్గం టిడిపి అధ్యక్షులు నాతాల రాంరెడ్డి అన్నారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిరసనగా నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో శనివారం స్థానిక వానిజ్య భవన్ సెంటర్లో ధర్నా నిర్వహించి మాజీమంత్రి జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. పదెండ్లు మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డి తన హుందాను మరచి మాట్లాడడం సరికాదన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నాగారం నుంచి వచ్చిన మిమ్మల్ని సూర్యాపేట ప్రజలు మూడుసార్లు గెలిపించానే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మీరు ఎక్కడైనా వెళ్లి రాజకీయాలు చేయవచ్చు కానీ చంద్రబాబు తెలంగాణకు వస్తే తన్నుతా తరుముతాం అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మాజీ మంత్రిగా శాసనసభ్యులుగా సభ్యతతో ఉండాలి గౌరవప్రదమైన విమర్శలు చేయాలని వెంటనే నారా చంద్రబాబు నాయుడుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ జనరల్ సెక్రెటరీ ధరావత్ వెంకన్న, నియోజకవర్గం టిడిపి నాయకులు రవి నాయక్,శెట్టిపల్లి సైదులు, ఏర్పుల లింగయ్య, కలపట్ల వెంకన్న, గోవిందా చారి, నకిరేకల్ వీరారెడ్డి, కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేస్తాం

- కల్యాణలక్ష్మి షాధిముభారక్ చెక్కులు పంపిణీ
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేస్తామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. శనివారం మధ్యాహ్నం అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవెన్యూ పరిధిలోని 145 మంది కల్యాణలక్ష్మి...18 మంది షాధిముభారక్ లబ్ధిదారులకు సంబంధించి మొత్తం 163 మందికి 1,63,18,908/ ఒక కోటి అరవై మూడు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిదివందల ఎనిమిది రూపాయల చెక్కులను పెద్ద అంబర్ పేట పరిధిలోని ఇందిరా గార్డెన్స్ లో స్థానిక MRO సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన లబ్ధిదారులకు అందచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని అన్నారు.త్వరలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు కూడ ఇస్తామని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పులకుప్పగా తయ్యారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చైర్పర్సన్ పండుగలు జయ శ్రీ రాజు, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు చామ కృష్ణారెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్లు విద్య విజయేందర్ రెడ్డి, పసుల రాజేందర్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు కొండల గౌడ్, బొర్రా అనురాధ సురేష్, దండెం కృష్ణారెడ్డి, ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
23.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# తల్లిద్రండులు లేని అమ్మాయి పెళ్లి కి అండగా ఉప్పల

ఎల్బ్ నగర్ విశాల భారతి :

ఎల్బ్ నగర్ నాగోల్ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో బీరప్ప గడ్డ ఉప్పల్ కి చెందిన వాణీ వివాహం కోసం పుస్తె, మెట్టెలు, చీర,గాజులు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ , అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఐవిఫ్ ఫస్ట్ మహిళ ఉప్పల స్వప్న అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా కుల, మత భేదాలకు అతీతంగా 8 వేల మందికి పైగా అనేక పేద మరియు అగ్రవర్ణ పేదల అమ్మాయిల వివాహానికి పూస్తే మట్టెలు, చీర , గాజులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘుపతి రెడ్డి,శ్యామ్ గతదితరులు పాల్గొన్నారు.



భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామంలో ఇటీవల కొదురుపాక సమ్మలటాల్ బియ్యం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్, చిటుకూరి అనిల్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.





# జనాభా దామాషా ప్రకారం 'స్థానికం'లో రిజర్వేషన్లు కల్పించండి

- రేవంత్ రెడ్డి నాయకత్వంలో సామాజిక న్యాయం
- బీసీలందరం ముఖ్యమంత్రి రేవంత్ కు రుణపడి ఉంటాం
- ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చండి
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేత

పటాన్ చెరు,విశాలభారతి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.
శనివారం జ్యోతిరావు పూలే భవన్ (ప్రజా భవన్ )లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీలో బిల్లు అంశంపై బీసీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సత్కరించారు. బీసీల అభ్యున్నతికై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో వినతి పత్రం అందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టే అంశంతో పాటు బీసీల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించారు. ఇప్పటివరకు తమ వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రత్యేకంగా మరొకసారి స్పెషల్ కులగణన డ్రైవ్ ను ఏర్పాటు చేసిన విషయం పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పలువురు బీసీ నాయకులు ముఖ్య నేతలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నీలం మధు జనాభా దామాషా ప్రకారం బీసీ లోని అన్ని కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం రిజర్వేషన్లు కల్పించే అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. దానికి తోడు చిరకాలంగా ముదిరాజుల డిమాండ్ అయిన బీసీ “డీ” నుంచి బీసీ "ఏ" లోకి చేర్చాలని ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తు దీర్ఘ కాల డిమాండ్లను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తూ బీసీ కుల గణన చేపట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ అసెంబ్లీ లో చట్టబద్ధత కల్పిస్తున్నారని తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి త్వరలో రాజ్యాంగ అంశాలకు అనుగుణంగా బిల్లును ఆమోదించనున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడలేని లేనివిధంగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యావత్ బీసీ సమాజం రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు. యావత్ దేశం అబ్బురపడేలా నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ లో చట్టబద్ధత తర్వాత అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కమిటీ ప్రమాణ స్వీకారం
- ముఖ్యతిదిగా హాజరైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పోచారం గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిదిగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచారం లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం పురాతన చరిత్ర కలిగిన ఆలయం అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ కమిటీ అన్ని సౌకర్యాలు కల్పించాలనీ తెలిపారు.
రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధి జరగాలన్నారు. ఆలయానికి సంబంధించిన భూమి చుట్టూ కంచెని ఏర్పాటు చేసుకోవాలనీ సూచించారు. ఆలయ భూములు అన్యాక్రతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దాయి నరేష్ , వైస్ చైర్మన్ వెంకట్ రామి రెడ్డి , దేవాలయ డైరెక్టర్లు , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్ళపల్లి చిన్న , జయమ్మ తదితరులు పాల్గొన్నారు



# 'సహకార సంఘాల పనితీరు భేష్'

తుర్కయంజాల్, విశాలభారతి:

సహకార విద్య, శిక్షణలో భాగంగా తుర్కయంజాల్ ఎఫ్ఎస్సీఎస్ను కేరళ సహకార సంఘం ప్రతినిధులు సందర్శించారు. తుర్కయంజాల్, బీఎన్రెడ్డినగర్, కోహెడలోని సంఘం బ్రాంచులు, గోడౌన్లను పరిశీలించారు. రైతులకు సంఘం అందిస్తున్న సేవలు, అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలోని సహకార సంఘాలు రైతులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేరళ స్టేట్ బ్యాంక్ వైస్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఎంకే కన్నన్, సునీతాసహదేవన్, బీపీ పిళ్ళై, నారాయణన్, తెలంగాణ సీటీఐ ఫ్యాకల్టీ జయశంకర్, డీసీసీబీ డీజీఎం శైలజ, తుర్కయంజాల్ బ్యాంకు సెక్రటరీ వై .రాందాస్, సంఘ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడ స్ఫూర్తిని ప్రదర్శించాలి

- నేడు ఎన్ పి ఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం
- వర్త్యవత్ రూప్లి భాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:



యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్ తల్లి రూప్లి భాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఎన్ పిఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ ను నేడు ప్రారంభిస్తున్నట్లు ఆర్గనైజర్స్ తెలిపారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ , మాజీ జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడ స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. ఈ క్రీడ పోటీలను విజయవంతం చేయాలని కోరారు.



# పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- వెలిమెల మోడల్ స్కూల్, ఉస్మాన్ నగర్ కస్తూరిబా పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- కిచెన్ షెడ్డు, స్టోర్ రూమ్ పరిశీలించిన కలెక్టర్
- విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న కలెక్టర్

పటాన్ చెరు(రామచంద్రాపురం),విశాలభారతి

రామచంద్రాపురం మండల పరిధిలోని వెలిమెల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల, ఉస్మాన్ నగర్ కస్తూరిబాబ్ గాంధీ బాలికల పాఠశాలను శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా పాఠశాలల్లో వంటగదిని డైనింగ్ హాల్ ను, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పిల్లలకు రుచికరమైన వంట వండి పెట్టాలని ఆదేశించారు. పాఠశాలలో సానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు శ్రద్ధతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి నైపుణ్యాలను పరిశీలించారు. పరీక్షలు రాసే విధానంపై విద్యార్థులకు పలు సూచనలు అందించారు. విద్యార్థులకు మెరుగైన వసతితో పాటు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి పదో తరగతిలో మెరుగైన ఫలితాలు 10/10 సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఈవో వెంకటేశ్వర్లు, కళాశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు ఉన్నారు.





# ఆమనగల్లు గ్రామర్ స్కూల్లో ఘనంగా స్వపరిపాలన

ఆమనగల్లు,విశాలభారతి :

పట్టణంలోని ఆమనగల్లు గ్రామర్ హైస్కూల్లో విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగాజరుపుకున్నారు.పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయ పాత్ర పోషించి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. చూడముచ్చటైన వస్త్రధారణతో విద్యార్థులు హాజరై సందడి చేశారు. చిన్నారులు బోధించిన తీరుపై వీక్షకులు ప్రశంసించారు. స్వయం పాలన సందర్భంగా పాఠశాల యాజమాన్యం వివిధ రకాల మొక్కలతో అలంకరించి పాఠశాలను శోభాయమానంగా చేసి ఆకట్టుకున్నారు. అనంతరం మధ్యాహ్నం పాఠశాల ఆవరణ లో ముగింపు వేడుకలు జరిగాయి. యాజమాన్యం బికుమాండ్ల ప్రదీప్ కుమార్, అవ్వారి శివలింగం, ఆమనగంటి సంజీవ్ కుమార్, కోట్ల వెంకటేష్, అవ్వారి శైలజ శివకుమార్, వెల్దండ రవికిరణ్ ముఖ్య అతిథులు గా హాజరై ఒకరోజు ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ధ్యానముద్రలు యోగ సాధన తోపాటు సినీ గీతాలపై నృత్య ప్రదర్శనతో అలరించి సందడి చేశారు. కార్యక్రమంలో సుమతి, సమ్రిన్, ఆసియా బేగం, బాలిశ్వర్, నిఖిత, జయలక్ష్మి, మౌనిక,అనుష, జ్యోతి , సునీత , సరస్వతి తదితరులున్నారు.



# విద్యానగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

ఆమనగల్లు,విశాలభారతి :

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డులోని విద్యానగర్ కాలనీలో అనేక సమస్యలు నెలకొన్నాయని యుద్ధ ప్రాతిపదికన అధికారులు మౌలిక వసతులు కల్పించి ఇబ్బందులు తీర్చాలని కోరుతూ శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీ కమిషనర్ ఏం. శంకర్ కు కాలనీ ఉపాధ్యక్షుడు వర్కాల శేఖర్ తో కలిసి కాలనీ అధ్యక్షుడు ఎంఏ పాషా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వేసవి కాలం సమీపిస్తున్న సందర్భంగా నీటి ఎద్దడి ఏర్పడకుండా మిషన్ భగీరథ త్రాగునీటిని ప్రతి ఇంటికి అందించాలన్నారు. అంతర్గత మురుగు కాలువలు వీధి దీపాలు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరినట్లు పాషా తెలిపారు. ప్రస్తుతం ఉన్న అంతర్గత మురుగు కాలువల మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. మురికి కాలువలు లీకేజ్ మూలంగా రోడ్డుపై మురికి నీరు ఏరులై పారుతుందని దీంతో దోమలు పందులు స్వైర విహారం చేస్తూ అపరిశుభ్రతకు నిలయంగా మారుతున్నాయని అన్నారు. కాలనీలోని ఖాళీ ప్రదేశాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి ముళ్లకంచలు విపరీతంగా పెరిగాయని విష సర్పాలైన పాములు తేళ్లు ఇండ్లలోకి వస్తున్నాయని ఈ ప్రాంత ప్రజలు కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారని విన్నవించారు. ఇండ్ల మధ్యన 11 కెవి విద్యుత్ వైర్లను తొలగించాలని ఎం ఏ పాష కోరారు. ఈ కాలనీ ప్రజలపై దయవుంచి ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం జంగయ్య, కోశాధికారి సుదర్శన్ రెడ్డి, కాలనీ గౌరవ సభ్యులు పాండు, పత్యా నాయక్, పర్వతాలు, చంద్రశేఖర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# రకుల్ కి మళ్లీ షాకు...

తెలుగులో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించి, పలువురు సూపర్ స్టార్ హీరోల సినిమాల్లో నటించిన రకుల్ ప్రీత్ సింగ్ ప్రస్తుతం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఆమె కంటే ముందు వచ్చిన వారు ఇంకా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్స్‌గా కొనసాగుతున్నారు. కానీ రకుల్ ప్రీత్ సింగ్ మాత్రం అప్పడే టాలీవుడ్ నుంచి కనిపించకుండా పోయింది. బాలీవుడ్‌లో అడపా దడపా సినిమాల్లో ఆఫర్లు వస్తున్నాయి. అక్కడ హిట్ కొట్టి మళ్లీ టాలీవుడ్‌లో ఆఫర్లు సొంతం చేసుకోవాలని ఈ అమ్మడు ఆశ పడుతుంది. కానీ బాలీవుడ్‌లో ఈమెకు వరుసగా ఆఫర్లు వస్తున్నా అవి సక్సెస్‌ను తెచ్చి పెట్టడం లేదు. రకుల్ ప్రీత్ సింగ్ ఖాతాలో మరో ఫ్లాప్ పడింది. అర్జున్ కపూర్ హీరోగా రకుల్ ప్రీత్ సింగ్, భూమి పెడ్నేకర్ హీరోయిన్‌లుగా రూపొందిన 'మేరే హస్బెండ్ కీ బివి' సినిమా నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమాకు మొదటి నుంచే పెద్దగా బజ్ క్రియేట్ కాలేదు. విడుదల సమయంలోనూ మేకర్స్ పెద్దగా ప్రమోట్ చేయలేదు. దాంతో సినిమాకు ఓపెనింగ్ అంతగా రాదని ముందే ఊహించారు. అందుకే కొన్ని స్క్రీన్స్‌లో 1 ప్లస్ 1 ఆఫర్ ప్రకటించారు. ఒక టికెట్ కొంటే మరో టికెట్ ఉచితంగా ఇచ్చారు. అయినా టికెట్లు పెద్దగా అమ్ముడు పోలేదు, అంతే కాకుండా ఆక్యుపెన్సీ పెద్దగా నమోదు కాలేదు. మొదటి రోజు వసూళ్లు అత్యంత దారుణంగా ఉన్నాయంటూ బాక్సాఫీస్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం మేరే హస్బెండ్ కీ బివి సినిమాకు మొదటి రోజు కేవలం రూ.2 కోట్ల వసూళ్లు నమోదు అయ్యాయి. నేడు, రేపు వీకెండ్ కావడంతో వసూళ్లు కాస్త పుంజుకునే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎంతగా పుంజుకున్నా సినిమా లాంగ్ రన్‌లో కనీసం రూ.20 కోట్లను నమోదు చేసే అవకాశాలు కనిపించడం లేదు అంటూ బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రూ.50 కోట్లకు మించి ఖర్చు చేసి ఆ సినిమాను రూపొందించారు. కాని సినిమా ఫలితం చూస్తే డిజాస్టర్ తప్పేలా లేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రకుల్ ప్రీత్ సింగ్ ఈ సినిమాపై చాలా ఆశలు పెట్టుకుంది. ఈమె పాత్రకు ప్రాముఖ్యత దక్కడంతో పాటు నటించేందుకు స్కోప్ దక్కిందట. కనుక సినిమా హిట్ అయితే బాలీవుడ్‌లో మరో మూడు నాలుగు ఆఫర్లు వస్తాయని ఆశ పడింది. కానీ రకుల్ ప్రీత్ సింగ్‌కి బ్యాడ్ టైమ్ నడుస్తున్నట్లుగా ఉంది. అందుకే మరోసారి ఆమెకు ఈ సినిమాతోనూ నిరాశే మిగిలింది. రకుల్ సినీ కెరీర్ ఖతం అయిందా అంటూ అనుమానాలు వచ్చే విధంగా ఈ సినిమా సైతం బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడింది. ఈ సినిమా ఫెయిల్ కావడంతో రకుల్ ప్రీత్ సింగ్ కి బాలీవుడ్‌లోనూ ఆఫర్లు మరింత కష్టంగా మారే అవకాశాలు ఉన్నాయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



# ఓదెల 2 టీజర్

తమన్నా నుంచి తెలుగు మూవీ వచ్చి చాలా రోజులవుతుంది. కొంచెం గ్యాప్ తర్వాత ఇప్పుడు తమన్నా చేసిన సినిమా ఓదెల2 ఈ సినిమాలో తమన్నా తనెప్పుడూ కనిపించే పాత్రలకు భిన్నంగా అఘోరి పాత్రలో నటించింది. ఇదిలా ఉంటే ఈ మూవీ టీజర్ ను మహా కుంభ మేళా సందర్భంగా కాశీలో రిలీజ్ చేశారు. శివునికి తన జీవితాన్ని అంకితం చేసిన నాగ సాధువుకి, ఓ ఆత్మకు మధ్య జరిగే కథ ఆధారంగా ఓదెల2 తెరకెక్కినట్టు టీజర్ చూస్తుంటే అర్థమవుతుంది. టీజర్ మొత్తం చాలా పవర్‌ఫుల్ గా అనిపిస్తుంది. అఘోరి పాత్రలో తమన్నా స్క్రీన్ ప్రెజెన్స్ చాలా ఇంప్రెసివ్ గా ఉంది. చాలా మంచి షాట్స్ తో టీజర్ ని కట్ చేయగా, ఆ విజువల్స్ ను తన బీజీఎంతో మరింత థ్రిల్లింగ్ గా మార్చాడు మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్. అశోక్ తేజ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకు సంపత్ నంది కథ ఇచ్చాడు. నాలుగేళ్ల కిందట రిలీజైన ఓదెల రైల్వే స్టేషన్ కు సీక్వెల్ గా ఓదెల2 తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. మొత్తానికి టీజర్ తో అంచనాలను పెంచడంలో ఓదెల2 టీమ్ చాలా బాగా సక్సెస్ అయింది. కాకపోతే టీజర్ లో కొన్ని షాట్స్ చూస్తుంటే అనుష్క నటించిన అరుంధతి సినిమా గుర్తొస్తుంది.



# పోటీ ఇప్పట్లో కష్టమేనా?

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. పాన్ ఇండియాలో ఇప్పడో సంచ లనం. `యానిమల్`, `పుష్ప` సినిమాలతోనే ఈ ఇమేజ్ సొంతమైంది. అందుకే బాలీవుడ్ లోనూ బిజీ నటిగా మారిపోయింది. ఇక `ఛావా` సక్సెస్ తో రష్మిక ఇమేజ్ తారా స్థాయికి చేరింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. శంభాజీ మహారాజ్ భార్య ఏసుభాయి పాత్రలో రష్మిక అభినయం ఓ అద్భుతం.ఎంతో సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ తో గొప్ప నటిగా ప్రూవ్ చేసుకుంది. ఒక పాత్ర నుంచి మరో పాత్రలోకి అమ్మడు పరకాయ ప్రవేశం చేసే తీరు చూస్తే? తానెంత గొప్ప నటి అన్నది అర్థమవుతుంది. `యానిమల్` రొమాంటిక్ రోల్..`పుష్ప` సినిమాలో మాస్ అప్పిరియన్స్ ...అంతకు ముందు చిత్రాల్లో పాత్రకు అనుగుణంగా అమ్మడు ట్రాన్సఫర్మేషన్ ఇలా ప్రతీది రష్మిక డే బై డే ఎంత షైన్ అవుతుంది? అనడానికి తార్కాణంగా చెప్పొచ్చు. ఇక ఏసుభాయి పాత్రతో నటనలో పీక్స్ కు చేరింది. ఈ విషయంలో బాలీవుడ్ నటి అలియాభట్ ని కూడా పక్కకు నెట్టేసిందనొచ్చు. రష్మిక ట్రాన్సఫర్మేషన్ , పెర్ఫార్మెన్స్ చూస్తుంటే? ఇప్పట్లో అమ్మడికి పోటీగా మరో నటి తయారవ్వడం అన్నది అసాధ్యంగానే చెప్పాలి. బాలీవుడ్ లో అలియాభట్ ని బీట్ చేస్తుందనే ప్రచారం ఇప్పటికే ఉంది. `రామాయణం`లో సీత పాత్రలో సాయి పల్లవి నటిస్తుంది. ఆ సినిమా రిలీజ్ తర్వాత తానెంత గొప్ప నటి అన్నది ప్రూవ్ అవుతుంది. అలా చూస్తే వస్తే పోటీగా సాయి పల్లవి రావాలి? తప్ప మరో నటికి ఆ ఛాన్స్ లేదన్నది కాదనలేని వాస్తవం. ఈలోగా రష్మిక మరిన్ని చిత్రాలతో పాన్ ఇండియాలో మరింత సంచలనమవుతుంది. ఇప్పటికే అమ్మడికి లేడీ ఓరియేంటెడ్ అవకాశాలు కూడా క్యూ కడుతున్నాయి. కోట్ల రూపాయల పారితోషికం గుమ్మరించడానికి నిర్మాతలు సిద్ధంగా ఉన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.